



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఫిబ్రవరి 9, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## హామీలేమయ్యాయి?

### కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతారా? లేదా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని రెండు రోజులు ముందుకు జరపడంలో ఉన్న తొందర, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మీద లేదని ఎద్దేవా చేశారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యేలు ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తామని ప్రచారం చేసిన కాంగ్రెస్..ఇప్పుడు వాటిని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర గవర్నర్ ప్రసంగాన్ని విజన్ డాక్యుమెంట్ లాగా చూస్తాం.. కానీ గవర్నర్‌తో అర్ధ సత్యాలు ప్రచారం చేయిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. వృద్ధులు, వికలాంగులు, ఆసరా పింఛన్‌దారులు, మహిళలు, వరి పంటకు బోనస్ గురించి మాట్లాడక పోవడం నిరాశ మిగిల్చిందని అన్నారు. గవర్నర్ ప్రసంగం ప్రజలకు ఎలాంటి విశ్వాసం కల్పించలేదని చెప్పారు.

## తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగానే బరిలోకి..



హైదరాబాద్: రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగానే బరిలోకి దిగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో ఈసారి 17 లోక్‌సభ సీట్లకు పోటీ చేస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈసారి అసుదుద్దీన్ ఓవైసీ ఓడిస్తామనే ధీమా వ్యక్తం చేశారు. ఇక సర్వేలపై మాట్లాడుతూ.. సర్వేలల వస్తున్న ఫలితాలు నిజం కాదన్నారు. కాంగ్రెస్- బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయన్నారు. ఇక మేడిగడ్డలో కాంగ్రెస్ నేతలు సెటిల్మెంట్‌చేసుకుంటున్నారని, కాళేశ్వరం అవతకకలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ లేనిపోని రాద్ధాంతం చేస్తోందని, కాళేశ్వరం అవకతవకలపై దృష్టి మళ్లించేందుకు ఈ నాటకమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## 2 టీఎస్‌పీఎస్సీ ద్వారా లక్షల కొలువులిస్తం



- ‘నిర్దిష్ట సమయంలో’ ఆరు గ్యారెంటీల అమలు
- ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై
- సామాజికవర్గాలకు న్యాయం చేసేందుకు కులగణన
- నూతన పారిశ్రామిక, ఎంఎస్ఎంఈ, ఇంధన పాలసీలు
- 50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ-సిటీ ఏర్పాటు: గవర్నర్

**తమ ప్రభుత్వం నిర్దిష్ట సమయంలోపు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా దాదాపు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ గురువారం ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు.**

హైదరాబాద్, ఫిబ్రవరి 8 : రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇ ప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, త్వరలోనే మరో రెండు గ్యారెంటీలు రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు పథకాలను అమలు చేయబోతున్నట్టు చెప్పారు. ఇటీవలి ప్రజా పాల న కార్యక్రమంలో 1.28 కోట్ల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ గత వైభవాన్ని పునరుద్ధరించాల్సి ఉన్నదని, రాష్ట్రమంతటా అభివృద్ధిని వికేంద్రీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పారిశ్రామిక, సేవారంగాల వృద్ధికి నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్టు తెలిపారు. చిన్న పారిశ్రామికవేత్తల బలోపేతానికి నూతన ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకురానున్నట్టు వెల్లడించారు. వెయ్యి నుంచి మూడు వేల ఎకరాల




## కాంగ్రెస్‌పై విషం చిమ్మిన ప్రధాని మోడీ

- అభివృద్ధి గురించి మాట్లాడకుండా కాంగ్రెస్‌ను విమర్శించడమేమిటి?
- దేశ సమగ్రత, సమైక్యత కోసం ఇందిరా, రాజీవ్ లు ప్రాణాలను పణంగా పెట్టలేదా?
- హవ్వ... అయినా గాంధీ కుటుంబంపై విమర్శలా?
- ఏఐసిసి మీడియా అబ్జర్వర్ సుజాత ఫాల్, టీ పీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి, హైదరాబాద్ : లోక్ సభలో తన చివరి ప్రసంగంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ పై విషం చిమ్మేలా ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐసీసీ మీడియా అబ్జర్వర్ సుజాతా పాల్గారి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గాంధీ భవన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేశంలో రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది నెహ్రూ, అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ గురించి ఈమధ్య మోడీ మాట్లాడుతూ ఆమె ఎవరికోసం ప్రాణాలు వదిలారని ప్రశ్నించడం అవివేకం అన్నారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం కాదా ఇందిరాగాంధీ తన ప్రాణాలను పణంగా పెట్టిందని ప్రశ్నించారు. దేశం కోసం దేశ సమగ్రత కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలను సైతం లెక్క చేయలేదన్నారు . అటువంటి కుటుంబంపై ప్రధానమంత్రి మోడీ చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులివ్వకుండా వివక్ష చూపుతూ, ఇండియా కూటమిని కూల్చడమే లక్ష్యంగా వ్యవహారిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు భవానీ రెడ్డి, రియాజ్. రాజలింగం. రామ్మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం విషయంలో సరైన దిశలోనే ముందుకు వెళ్తున్నాం

- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి
- ‘కాళేశ్వరం’ విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని సీజే చెప్పారు
- మేడిగడ్డపై చర్చను పక్కదారి పట్టించేందుకు కృష్ణాబోర్డు వివాదం
- కేసీఆర్ ఎక్స్‌పైరీ డేట్ పూర్తైన మెడిసిన్..
- అధికారం పోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు



## కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని మాటిస్తున్నా

### ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

# దేవరకొండలో పరీక్షా కేంద్రంలోకి తప్ప తాగి హాజరైన ఎగ్జామినేటర్

### విద్యార్థులను విద్యార్థి సంఘాల నాయకులపట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎగ్జామినేటర్

### చోద్యం చూస్తూ తమకేమీ తెలియదు అంటూ తోసిపుచ్చిన కళాశాల ప్రిన్సిపాల్






దేవరకొండ ఫిబ్రవరి 08 వార్త మిర్రర్:: విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు తప్ప తాగి నిలబడే స్తోమత కూడా లేకుండా తూగుతూ ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షకు హాజరైన ప్రబుద్ధుడు. దేవరకొండ పట్టణంలోని స్థానిక బాలుర జూనియర్ కళాశాలలో గురువారం నాడు ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫిజిక్స్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాక్టికల్ పరీక్షల్లో భాగంగా పరీక్షకు ఎగ్జామినేటర్గా వ్యవహరించే లెక్చరర్ చంద్రశేఖర్ మధ్యాహ్నం 2గంటల సమయంలో ప్రాక్టికల్ పరీక్ష జరుగుతున్న సమయంలో అప్పటికే తప్ప తాగి కనీసం నిలబడలేని స్థితిలో ఆయన ఉన్నాడని ఎంత చెప్పినా వినకుండా స్కూలుకు క్లాస్ రూమ్ లో పడిపోయారని స్థానికులు అందించిన సమాచారం. ఈ మేరకు విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు హుటాహుటిన కాలేజీకి చేరుకొని ఇదే విషయమై కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్యను వివరణ కోరగా తనకు ఏ విషయం తెలియదంటూ దాటవేశారు. కనీసం పరీక్ష జరుగుతున్న సమయంలో ఎటువంటి ఆంక్షలు లేకుండా పరీక్షలు జరుగుతున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. ఇదంతా చోద్యం చూస్తున్న కళాశాల ప్రిన్సిపల్ మద్యం తాగి పరీక్ష హాల్లో ఉన్న ఎగ్జామినేటర్ చంద్రశేఖర్ను ఎవరికి తెలియకుండా పరీక్షా హాల్ నుండి రహస్యంగా బయటికి పంపించారని విద్యార్థి సంఘాల నాయకుడు ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా జాతీయ కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ చూస్తుండగానే అతన్ని రహస్యంగా పంపించారని వారు తెలిపారు. ఇదే విషయమై పట్టణ విద్యార్థి సంఘాల నాయకులు మద్యం తాగి పరీక్ష హాల్లో హాజరై విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న స్థానిక ప్రిన్సిపల్ పట్టించుకోవడంలేదని, జిల్లా డిఐఈఓ కు విద్యార్థి సంఘాల నాయకులు వారి ఇరువురు పై చర్యలు తీసుకోవాలని డిఐఈఓ ను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం డిండి మండల కేంద్రంలో పరీక్షా కేంద్రాలలో డబ్బులు డిమాండ్ చేస్తూ ముగ్గురు సస్పెన్షన్ గురయ్యారని, అది మరవక ముందే దేవరకొండ పట్టణ కేంద్రంలో పట్టపగలు ప్రాక్టికల్ ఎగ్జామినర్ తాగి పరీక్ష గదిలో హాజరవ్వడం దురదృష్టమైన చర్య అని వారు మండిపడ్డారు. విద్యార్థులను వారి మానసిక స్థితి థితిని పెంపొందించేలా విద్యాబుద్ధులను చెప్పాల్సిన ఉపాధ్యాయులు తప్ప తాగి తరగతి గదిలోకి రావడం ఎంతవరకు సభమని సమాజం లో ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైందని వాటికి భిన్నంగా ఇలాంటి చీరపురుగులను పెంచి పెద్ద చేస్తున్న జిల్లా అధికారులు నిద్రపోతున్నారా లేక వీళ్ళ తప్పుడు కార్యక్రమాలను పెంపొందించడానికి పనిచేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. దేవరకొండ లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని గతంలో ఆయనపై చాలా రకాల ఆరోపణలు ఉన్నాయని వెంటనే స్థానిక ప్రిన్సిపాల్ ను విధుల నుండి తొలగించాలని ఆయా విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఎస్ఎఫ్ఐ, ఎం ఎస్ యు ఐ,యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు బుడిగ వెంకటేష్, పనుగంటి శ్రీకాంత్,వొంగురి వెంకటేశ్వర్లు,సిరాజ్ ఖాన్,ఎండీ షొభాన్,తదితరులు పాల్గొన్నారు.



## 1/70 యాక్ట్ ను ఉల్లంఘిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి: ఆలేం కోటి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 08(వార్త మిర్రర్): టిఆర్ఎస్ నాయకులు వట్టం రాంబాబు (బినామీ), నూకార రమేష్, కాంట్రాక్టర్ గణేష్, విలేఖరి ముసుగు లో ఉన్న ఓదెలపై పూర్తి విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాజేసిన వారి పై చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలె%శీ% కోటి ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం కేంద్రంలో మణుగూరు రెవెన్యూ పరిధి 138 సర్వే నంబర్ లో బడా బాబులు కొంతమంది వ్యాపారవేత్త చేతుల్లో కీలుబొమ్మలుగా మారి గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆరోపించింది. అలాగే గిరిజన ముసుగులో లంబాడి సామాజిక వర్గం ప్రభుత్వ భూములు గిరిజన భూములు కాజేస్తూ బినామీగా వ్యవహరిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. గిరిజనుల ముసుగులో ప్రభుత్వ టీచర్లుగా విధులు నిర్వహిస్తూ వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని,టిఆర్ఎస్ నాయకులు వట్టం రాంబాబు, నూకారపు రమేష్, కాంట్రాక్ట్ గణేష్ సమాధానం చెప్పాలని అన్నారు. విలేకరి ముసుగులో ఒక గిరిజనేతర విలేకరి ఓదేలు గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ యాక్ట్1/70 ను ఉల్లంఘిస్తూ ఎన్నో వ్యాపారాలు నిర్వహిస్తూ 5వ షెడ్యూల్డ్ భూభాగ చట్టాలను పూర్తిగా కాలరాస్తూ మణుగూరు మండలంలో అశోక రెడ్డికి బిల్డింగులు అమ్ముకొని మరియు బి టి పి ఎస్ వద్ద ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 853లో ప్లాట్లు కొని అమ్ముతూ రాజీవ్ గాంధీ నగర్ లో కూడా, 138 లో ప్రభుత్వ భూమిలో లక్షలాది రూపాయలతో తన అక్రమ సంపాదన తో ప్లాట్లు కొని అమ్ముతూ 1/70ని పూర్తిగా ఉల్లంఘించినారు. రాజీవ్ గాంధీ నగర్ లో అక్రమంగా చట్టాలకు వ్యతిరేకంగా మూడంతస్తుల బిల్డింగు కట్టి రాజభోగం అనుభవిస్తున్నారని, గిరిజనుల పై అవాకులు చవాకులు పేలుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. పైన తెలిపిన విషయాలపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి మరియు మండల అధ్యక్షులు పడిగ నారాయణ, కొమరం సైదులు, మడకం శ్రీను, తుమ్మ రాశి, సుతారి వెంకన్న, కొమరం రామకృష్ణ ,అడిగా శ్రీను, సుజాత, సుభద్ర ,అన్వేషిని తదితరులు పాల్గొన్నారు.

# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 724 పాయింట్లు పతనం

ముంబై, ఫిబ్రవరి 8: స్టాక్ మార్కెట్లకు రిజర్వు బ్యాంక్ నిర్ణయం రుచించలేదు. ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేకపోవడంతో బ్యాంకింగ్, వాహన రంగ షేర్లు కుదేలయ్యాయి. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులకు తోడు ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికు తమ మొదటి ప్రాధాన్యత అని ప్రకటించడం మదుపరులపై బాంబుపడినట్టు అయింది. దీంతో ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు లేకపోవడంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఫలితంగా ఒక దశలో వెయ్యి పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివర్లో ఈ నష్టాలను తగ్గించుకోగలిగింది. మార్కెట్ ముగిసే సమయానికి 723.57 పాయింట్లు లేదా ఒక్క శాతం నష్టపోయిన సెన్సెక్స్ చివరకు 71,428.43 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 212.55 పాయింట్లు కోల్పోయి 21,717.95 వద్ద స్థిరపడింది.



#### కుదేలైన వడ్డీరేట్లకు సంబంధించిన షేర్లు

వడ్డీరేట్లు గరిష్ఠ స్థాయిలోనే ఉంటాయన్న ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యాఖ్యలతో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, వాహన, రియల్టీ, కమోడిటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. వరుసగా ఆరోసారి సెంట్రల్ బ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయం మార్కెట్లను అమ్మకాలవైపు నడిపించాయి. అత్యధికంగా ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 3.74 శాతం తగ్గగా, కొటక్ మహీంద్రా బ్యాంక్ 3.53 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 3.34 శాతం, యాక్సిస్ బ్యాంక్, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లు దిగువకు పడిపోయాయి. బీఎస్ఈ బ్యాంకింగ్ సూచీ 1.80 శాతం తగ్గింది. వీటితోపాటు వాహన రంగ షేర్లు మూడు శాతం వరకు కోల్పోగా..రియల్టీ రంగ సూచీలు నాలుగు శాతం వరకు నష్టపోయాయి. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, వాహన రంగ షేర్లు మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి. మూడో త్రైమాసికంలో ఎఫ్ఎంసీజీ రంగ సంస్థలు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడం, ముఖ్యంగా అమ్మకాలు పడిపోవడం కూడా సూచీలు తగ్గడానికి ప్రధాన కారణం.

**వినోద్ నాయర్, జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసుల హెడ్**

**ఐటీసీ 4% తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది.**

అలాగే కొటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, నెస్లె, ఇండస్ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్‌లు రెండు శాతానికి పైగా మార్కెట్ వాటాను కోల్పోయాయి. మహీంద్రా, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్అండ్‌టీ, మారుతి, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, టాటా మోటర్స్, టైటాన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్‌లు నష్టపోయాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3.54 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది దీంతోపాటు పవర్‌గ్రిడ్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎయిర్‌టెల్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీలు పెరిగాయి. మార్కెట్లో 2,204 షేర్లు పతనమవగా, 1,636 షేర్లు లాభపడ్డాయి. కానీ, 105 షేర్లు యథాతథంగా నిలిచాయి. రంగాలవారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ రంగ షేర్లు 2 శాతం నష్టపోగా, బ్యాంకింగ్ 1.80 శాతం, ఆర్థిక సేవలు 1.46 శాతం, కమోడిటీల 1.13 శాతం షేర్లు పడిపోయాయి.




## భారత్‌లో ఏ220 విమాన డోర్ల తయారీ

### డైనమెటిక్ టెక్నాలజీస్‌తో ఎయిర్‌బస్ ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఏ220 విమానాల డోర్లు భారత్‌లోనే తయారవనున్నాయి. ఈ మేరకు దేశీయ సంస్థ డైనమెటిక్ టెక్నాలజీస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఐరోపాకు చెందిన విమానాల తయారీ దిగ్గజం ఎయిర్‌బస్ గురువారం ప్రకటించింది. కాగా, ఓ భారతీయ విమానయాన రంగ తయారీ సంస్థకు దక్కిన అతిపెద్ద ఎగుమతి కాంట్రాక్టుల్లో ఇది కూడా ఒకటని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు. విమానాల విడిభాగాల తయారీలో భారత్ కీలకం అవుతున్నదన్న ఆనందాన్నీ కనబర్చారు. రాబోయే కొన్నేండ్లలో భారత్ నుంచి అందుకునే సేవలు, విడిభాగాల విలువను 1.5 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న ఎయిర్‌బస్‌కు ఈ కాంట్రాక్టు కలిసిరాగలదన్న ఆశాభావాన్నీ వ్యక్తం చేశారు. ప్రస్తుతం 750 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక ఈ కాంట్రాక్టులో భాగంగా ఎయిర్‌బస్ 220 కార్గో, ప్యాసింజర్ విమానాల డోర్ల తయారీ, సర్వీసింగ్‌ను డైనమెటిక్ టెక్నాలజీస్ అందించనున్నది. ఒక్కో విమానానికి 8 డోర్లుంటాయి. ఈ డోర్లతోపాటు వాటికి సంబంధించిన అన్ని విడిభాగాలనూ సంస్థ తయారు చేయనున్నది. ఇదిలావుంటే ఇప్పటికే ఎయిర్‌బస్‌కు చెందిన ఏ330, ఏ320 విమానాల ఫ్లాప్ ట్రాక్ బీమ్‌లనూ బెంగళూరుకు చెందిన డైనమెటిక్ టెక్నాలజీస్ సంస్థే తయారు చేస్తుండటం విశేషం. అలాగే ఏ220 విమానాల్లో కాక్‌పిట్ ఎస్కేప్ హ్యాచ్ డోర్లనూ ఉత్పత్తి చేస్తున్నది.

# ఎల్ఐసీ లాభం 9,444 కోట్లు

## అండగా నిలిచిన నికర ప్రీమియం




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ప్రభుత్వరంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.9,444 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2022-23 ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.6334 కోట్లతో పోలిస్తే 49 శాతం వృద్ధిని సాధించింది. గత త్రైమాసికంలో ప్రీమియం వసూళ్ల ద్వారా సంస్థకు రూ.1,17,017 కోట్ల ఆదాయం సమకూరడం వల్లనే లాభాల్లో భారీ వృద్ధి నమోదైందని కంపెనీ చైర్మన్ సిద్ధార్థ మోహంతీ తెలిపారు. క్రితం ఏడాది ఇది రూ.1,11,788 కోట్లుగా ఉన్నది. అలాగే కంపెనీ మొత్తం ఆదాయం రూ.1,96,891 కోట్ల నుంచి రూ.2,12,447 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.4 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. మరోవైపు కంపెనీ అసెట్ అండర్ మేనేజ్ మెంట్ (నిర్వహణలో ఉన్న ఆస్తి విలువ-ఏయూఎం) రూ. 44.34 లక్షల కోట్ల నుంచి రూ.49.66 లక్షల కోట్లకు చేరుకున్నది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల్లో (ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు) రూ.3,22,776 కోట్ల ఆదాయంపై రూ. 26,913 కోట్ల లాభాన్ని గడించింది. 58.90 శాతం మార్కెట్ వాటాతో సంస్థ మార్కెట్ లీడర్‌గా కొనసాగుతున్నది. దేశీయ అత్యంత విలువైన సంస్థల జాబితాలోకి బీమా దిగ్గజం ఎల్ఐసీ కూడా చేరింది. గత కొన్నిరోజులుగా కంపెనీ షేరు ధర ఇబ్బడిముబ్బడిగా పెరుగుతుండటంతో మార్కెట్ విలువ అంతకంతకు పెరుగుతున్నది. దీంట్లోభాగంగానే గురువారం షేరు ధర 6 శాతం లాభపడటంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.6.99 లక్షల కోట్లకు చేరుకున్నది. దేశీయ అత్యంత విలువైన సంస్థల జాబితాలో టాప్-5 స్థానాన్ని దక్కించుకున్నది. ఇంట్రాడేలో 9.51 శాతం లాభపడిన కంపెనీ షేరు చివరకు 5.86 శాతం లాభంతో రూ.1,106.25 వద్ద ముగిసింది. అటు ఎన్ఎస్ఈలోనూ 6.46 శాతం ఎగబాకి రూ.1,112 వద్ద స్థిరపడింది. రూ.1,000 కంటే అధికంగా నమోదవడం ఇదే తొలిసారి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.38,740.62 కోట్లు పెరిగి రూ.6,99, 702.87 కోట్లకు చేరుకున్నది. టాప్-5లో కొనసాగుతున్న ఐసీఐసీఐ బ్యాంక్‌ను వెనక్కినెట్టి ఈ స్థానాన్ని ఎల్ఐసీ కైవసం చేసుకున్నది. గత నెలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)ని దాటేసిన ఎల్ఐసీ ఈసారి ఐసీఐసీఐ బ్యాంక్ ర్యాంక్‌ను అధిగమించింది. మే 2022లో స్టాక్ మార్కెట్లోకి లిట్కస్టైన ఎల్ఐసీ.. సంస్థలో కేంద్రానికి ఉన్న షేర్లలో 22.13 కోట్ల షేర్లు లేదా 3.5 శాతం వాటాను బహిరంగ మార్కెట్లో విక్రయించింది. ప్రస్తుతం సంస్థలో కేంద్రానికి 96.5 శాతం వాటా ఉన్నది.




## సీఎన్‌జీలో టాటా టిగోర్

### ఆటోమెటిక్ వెర్షన్ విడుదల..గరిష్ఠ ధర రూ.9.5 లక్షలు

ముంబై, ఫిబ్రవరి 8: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ మరో చరిత్ర సృష్టించింది. దేశీయ మార్కెట్లోకి తొలిసారిగా ఆటోమెటిక్ వెర్షన్ సీఎన్‌జీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 28.08 కిలోమీటర్ల మైలేజీ ఇచ్చే టియాగో, టిగోర్ ఐసీఎన్‌జీ ఏఎంటీ వెర్షన్‌ను గురువారం ప్రవేశపెట్టింది. వీటిలో నాలుగు రకాలుగా లభించనున్న టియాగో ఐసీఎన్‌జీ మాడల్ రూ.7.90 లక్షల నుంచి రూ.8.80 లక్షల వరకు, టిగోర్ ఐసీఎన్‌జీ రూ.8.85 లక్షల నుంచి రూ.9.55 లక్షల లోపు ధరను నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన విభాగ చీఫ్ కమర్షియల్ అధికారి అమిత్ కామత్ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా సీఎన్‌జీ లభ్యత అధికం కావడంతో ఈ సెగ్మెంట్ వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, గత రెండేండ్లలో 1.3 లక్షల సీఎన్‌జీ వాహనాలను విక్రయించినట్లు చెప్పారు.

## కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చింది నాకు హోం శాఖ రావడం ఖాయం

### కెసిఆర్, కేటీఆర్, సంతోష్ ,జైలుకెళ్లడం కూడా ఖాయం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికాంగ్రెస్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వాక్యాలు చేశారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని నాకు కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చింది నాకు హోం శాఖ ఇవ్వాలని కోరుతున్న అని అన్నారు. నేను హోం మంత్రి అయితేనే బిఆర్ఎస్ నాయకులు నియంత్రణలో ఉంటారని. కెసిఆర్. కేటీఆర్. సంతోష్ కుమార్. జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



## ప్రారంభమైన ఉచిత 200 యూనిట్ విద్యుత్ పథకం సర్వే

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8.

కోరుట్ల పట్టణం లో ప్రతి ఇంటిలో ఉన్న కరెంట్ మీటర్ లను సర్వే ప్రారంభించారు, ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులు కరెంటు మీటర్ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు వారు కూడా సానుకూలంగా స్పందించి అడిగిన వివరాలను ఇవ్వడం జరిగింది, ప్రజా పాలనలో అప్లై చేసుకుని వారిని కూడా మరల అప్లై చేస్తున్నారు,వారు మాట్లాడుతూ ఇంటి యజమాని తో పాటు కిరాయి ఉన్న వారు కూడా ఈ పథకం కు అర్హులు వారి దగ్గరి నుండి రేషన్ కార్డు నెంబరు ఆధార కార్డు నెంబరు ఎంట్రీ చేయడం జరుగుతుందని చెప్పారు,ఇట్టి కార్యమంలో యసి, ఏఈ,లైన్ ఇన్స్పెక్టర్ మరియు లైనమెన్ ,కరెంటు సిబ్బంది పాల్గొన్నారు.




## ఢిల్లీ ధర్నాలో పాల్గొని ప్రసంగించిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి

### ఉప్పరి శేఖర్ సగర, గౌరక్క సత్యం సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిబి.సి డిమాండ్ల సాధనకై దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో పాల్గొని ప్రసంగిస్తున్న తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర లు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎం.పి బి.బి పాటిల్, మాజీ రాజ్యసభ సభ్యులు హన్మంత్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్, బిసి కుల సంఘాల రాష్ట్ర జేఏసి అధ్యక్షులు కుందారపు గణేషా చారి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి సగర, జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షులు విక్రం గౌడ్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శ్యాం కుర్మ, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు భాగ్యలక్ష్మి సగర, ప్రొఫెసర్ శ్రీ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మలరామారం మండల్ లంబాడి హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా లవుడ్య హరి మోహన్ నాయక్

### నియామక పత్రాన్ని అందజేసిన భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండలంలో మండల కమిటీ నీ నిర్ణయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు,మండల లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు లవుడ్య హరి మోహన్ నాయక్, యూత్ వింగ్ మండల అధ్యక్షుడు దిరావత్ దేవేందర్ నాయక్,యల్ యచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ధీరావత్ రమేష్ నాయక్ మలోత్ వినోద్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు ధీరావత్ మోహన్ నాయక్, యూత్ వింగ్ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ ,నరేష్ నాయక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మెగావత్ శ్రీకాంత్ నాయక్ తదితర కమిటీ సభ్యులు మరియు ఈ కార్యక్రమంలో సద్గురు.సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి ప్రతి జిల్లాకి రెండు కోట్ల బడ్జెట్ ని కేటాయించాలి అలాగే యాదాద్రి పుణ్యక్షేత్రంలో బంజారా భవన్ మరియు సేవాలాల్ మందిరం నిర్మించాలని తీర్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ శేఖర్ నాయక్ యూత్ జిల్లా నాయకులు రమేష్ నాయక్ , అరుణ్ నాయక్ రమేష్ నాయక్,సముందర్ నాయక్, శ్రీను నాయక్ రాజ్ కుమార్ మోహన్ మహేందర్, మరియు యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## కృష్ణా జల్లాల గురించి మాట్లాడే కనీస నైతిక అర్హత కోల్పోయిన బిఆర్ఎస్

### మాజీ గ్రంధాలయ చేర్మెన్ కప్పాటి పండు రంగారెడ్డి



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 8 : కృష్ణా జలాలపై నీటి హక్కులపై కెఆర్ఎంబికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగిస్తూ తెలంగాణ ప్రజలకు నష్టం కలిగిస్తున్నారంటూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బిఅర్ఎస్ నాయకులు మొసలు కన్నీరు కార్చడం లాంటిదేనని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.గురువారం కందుకూరు మండల కేంద్రములో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జల్లాల గురించి మాట్లాడే కనీస నైతిక అర్హత కోల్పోయిన బిఅర్ఎస్ నాయకులు అంటూ పది సంవత్సరాలు అధికారం మత్తులో జోగి గోదావరి జలాల ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రదానంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కెసిఅర్, హరీశ్ రావుల అవినీతి బట్టబయలై జైలుకు వెళ్ళే పరిస్థితి ఏర్పడింది కాబట్టి ప్రజలను పక్కత్రోవ పట్టించేందుకు నేడు కృష్ణా జలాలపై కృతిమ హంగామ సృష్టిస్తున్నారని అన్నారు.కృష్ణా జలాల్లో నాణ్యమైన వాటా విషయంలో కేంద్ర ప్రభుత్వ వివక్షత బి.ఆర్.ఎస్ నిర్లక్ష్యము దగాపడ్డ దక్షిణ తెలంగాణ. 2014 విభజన హామీల మేరకైనా కృష్ణాజిల్లా న్యాయమైన వాటా ఇవ్వకుండా మొత్తం జల వనరుల మీద కేంద్ర ప్రభుత్వం తన గుత్తాధిపత్యం కొరకు గెజిట్ తీసుకువస్తే ఆరోజు కెసిఆర్ మౌనంగా ఉన్నాడని ఆయన ఆరోపించారు. నాడు ప్రతిపక్ష పార్టీలు,మేధావులు ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేసిన బిఅర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అన్నారుఅటు ఆంధ్రప్రదేశ్ ఇటు మహారాష్ట్రతో వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం చెలిమిచేస్తూ నీటి వాటాలో తెలంగాణ ప్రజా ప్రయోజనాలను బిఅర్ఎస్ ప్రభుత్వం ఫణంగా పెట్టిందని అన్నారు.తొమ్మిదిన్నర సంవత్సరాలు అదికారం వెలగ బెట్టి ఎన్నికల ముందు బిఅర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను గ్రహించి ప్రజలదృష్టిని మళ్ళించడానికి హడావుడిగా మెడికల్ కళాశాలను ప్రారంభించింది తప్ప కందుకూరు మండల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని వున్నది కేవలం కపట ప్రేమ మాత్రమేనని అన్నారు. రాజధాని నగరానికి అతిచేరవలో వుండి అభివృద్ధిలో మాత్రం ఎందుకు వెనకవేయబడిందో మాజీ మంత్రి తెలియజేయాలని అన్నారు. అధికారంలో వుండి అయిదు సంవత్సరాలు సర్పంచ్ లను నానా అగచట్లు పెట్టి అప్పులపాలు జేసి ఈరోజు వారికి వీడుకొలు సమావేశాలు పెట్టి ఎక్కడలేని సానుభూతిని ప్రదర్శిస్తూ, ప్రశంసించడం విడ్డూరంగా వుందని పాండురంగా రెడ్డి పేర్కొన్నారు.



## అయిలాపూర్ గ్రామంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8

కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ జువ్వాడి నర్సింగ రావు మరియు రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ జువ్వాడి కృష్ణా రావు గార్ల పిలుపు మేరకు అయిలాపూర్ గ్రామం లో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం గారి ఆధ్వర్యంలోతెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారాస నాయకుడు బాల్క సుమన్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు.. ఈ సందర్బంగా కొంతం రాజం గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారికి బాల్క సుమన్ బహిరంగ క్షమాపణలు చెప్పి, తాను చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షం లో బాల్క సుమన్ కోరుట్ల నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చిన తగిన గుణపాఠం చెప్తా%శీ% అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట సంజీవ్ రెడ్డి, ఏలేటి పుల్లారెడ్డి, తాటికొండ బాబు, ద్యావనపెల్లి రామకృష్ణ, గుగ్గిళ్ల స్వామి,మారంపెల్లి రాములు, ముక్కెర రాజేష్, మరుపాక సుమన్,గడ్డం హన్మక్క,బాధ విజయ్, వేల్పుల రాజు, ఎలైజర్, మారంపెల్లి అంజయ్య, రాములు, శివ, మధు, రాకేష్, శివ, నవీన్, లక్ష్మణ్, మల్లేష్, ఆశయ్య, తదితరులు పాల్గొన్నారు..

## రక్త దానం ప్రాణ దానం కోరుట్ల సేవాదల్



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8

కోరుట్ల పట్టణంలోని ప్రవీణ్ నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన గంగుబాయి కి ఓ పాజిటివ్ రక్తం తక్కువగా ఉండటంతో అత్యవసరంగా రక్తం అవసరం అని డాక్టర్లు తెలుపగా లాబ్ టెక్నీషియన్ రుద్ర సురేష్ ద్వారా కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న ఆత్మనగర్ కు చెందిన చిలివేరీ సుమన్ గౌడ్ తన రక్తాన్ని దానం చేయడం జరిగింది.అదే విధంగా సాహితీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కోరుట్ల పట్టణానికి చెందిన జ్యోతి అనే మహిళకి అత్యవసరంగా రక్తం అవసరం కాగా కోరుట్ల సేవాదళ్ సహాయ కార్యదర్శి మహమ్మద్ సోహైల్ , వనతడుపుల జయప్రకాష్ లు తన రక్తాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా రక్త దానం చేసిన మహమ్మద్ సోహైల్ ,జయప్రకాష్, సుమన్ గౌడ్ లను డాక్టర్ జీవన్ కుమార్ ,హాస్పిటల్ సిబ్బంది,రోగి బంధువులు తదితరులు అభినందించారు.



## గ్రామ పంచాయతీ పాలకవర్గ పదవీ విరమణ సన్మానం

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండల కంకణాలగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ , ఉపసర్పంచ్ , వార్డ్ మెంబెర్స్, కోఆప్షన్ మెంబెర్ కి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ , ఎంపీడీఓ , ఎమ్మార్వో , మండల పంచాయతి అధికారి , సర్పంచ్ శైలజ సత్యనారాయణ , ఉపసర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్ , సర్పంచ్ జైపాల్ రెడ్డి , స్పెషల్ ఆఫీసర్ మమత , పంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్ర బోస్ , కోఆప్షన్ మెంబెర్ సంపతి సుధాకర్ రెడ్డి, వార్డుమెంబర్లు , అంగన్వాడీ టీచర్ , ఆశ వర్కర్ ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



## గుండెపనేని అంజన్ రావు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

వనస్థలిపురం వార్త మిర్రర్వనస్థలిపురం గుండెపనేని అంజన్ రావు ఇటీవల మరణించగా ఆయన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. అనంతరం వారి కుమారుడు గుండెపునేని చక్రధర్ రావు ని ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గుండెపనేని బంధువులు వనస్థలిపురం వాసులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### బిఎస్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ - బాణావత్ సుధాకర్ నాయక్



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని బి ఎస్ ఎన్ ఫౌండేషన్ చైర్మన్ బాణావత్ సుధాకర్ నాయక్ అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి చారిత్రాత్మక తీర్పునిచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించే నాయకుడు అని అటువంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే ము నుగోడు నియోజకవర్గం రాష్టంలోనే ఉత్తమ నియోజ కవర్గంగా మారు తుందనడంలో సందేహం లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాల్లో 11 స్థానాలను కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీని అందించిన కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## కల్లుగీత కార్మికులకు రక్షణ కల్పించండి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నడిగూడెం, ఫిబ్రవరి 08, వార్త మిర్రర్ కల్లుగీత కార్మికులకు రక్షణ కల్పించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మండలంలోని రత్నవరం గ్రామంలో కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గీత కార్మికులు తాటి చెట్టుపై నుండి కింద పడకుండా ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మోకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కల్లుగీత కార్మికులు బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్నారని రాష్ట్రంలో రెండు రోజుల కొక్కరు చనిపోతున్నారని,వందలాది మంది కాళ్లు చేతులు విరిగి మంచాన పడుతున్నారని,బ్రతుకు తెరువు కష్టతరమవుతుందన్నారు.ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా సేఫ్టీ మోకులను గీత కార్మికులకు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇవ్వాలని, మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పోలంపల్లి వెంకటేశ్వర్లు కల్లుగీత కార్మికులు మండవ పిచ్చయ్య,మొక్క గోపయ్య, గుడిపూడి నరసయ్య,గుండు రామచంద్రయ్య,గుడిపూడి వెంకటేశ్వర్లు,మిరియాల ఆంజనేయులు,మండవ వెంకటయ్య,మొక్క ఉపేందర్, మిర్యాల ఉపేందర్,గుడిపూడి శీను, కొంపల్లి శంకర్, కాసాని రాంబాబు,గుండు సీతారాములు, కాసాని రాజలింగయ్య, బెల్లంకొండరాంబాబు, కాసాని గురవయ్య,బొల్లెపల్లి రాముడు, బెల్లంకొండ లింగయ్య తదితర కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు..



## గట్టు కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

### కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన గట్టు కృష్ణ ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కృష్ణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి 5000 రూపాయలు,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. మృతుడు కృష్ణ భార్య కవిత, ఇద్దరు చిన్న పిల్లలు అభి, సాయిరాం వాళ్ల చదువులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో హాస్టల్లో చదివిస్తానని ఎంపీపీ హామీ ఇచ్చారు. వారి కుటుంబ సభ్యులకు, అధైర్యపడవద్దు అండగా ఎల్లవేళల మేము ఉంటామని మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ పురి సతీష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి చంద్ర రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు కరం టోతూ రమేష్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి అక్బర్ ఆలీ, రాచకొండ రమేష్ బాబు, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఉప సర్పంచ్ ఉప్పరగొని సంజీవ, ఉప్పరగొని యాదయ్య, మందుగుల లక్ష్మయ్య, చిలివేరు సోమయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బలుగూరి శివ, చెరుకుపల్లి శివ, వాజిద్, అబ్బు, అబ్బన గోని వంశీ, నేనావత్ జలంధర్, నేనావత్ లక్ష్మణ్,ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, బద్దుల యాదగిరి, రేవనపల్లి గోపాల్, వనమోని వెంకటేష్, బోయిన ఎట్టయ్య, మండల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాకు మెడికల్ కళాశాల ఇవ్వాల్సిందే

### భువనగిరి డెవలప్మెంట్ ఫోరం

### వ్యవస్థాపక అధ్యక్షుడు మెరుగు మధు డిమాండ్



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి గత రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు రాష్ట్రంలో 8 మెడికల్ కళాశాలలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెల్సిందే,దానిలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా లోని యాదగిరిగుట్ట మల్లాపురం గ్రామం లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం స్థలం కేటాయించి అనుమతి కూడా మంజూరు చేసిన విషయం కూడా తెలిసిందే..పై విషయంలో ప్రస్తుత నూతన రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కళాశాలలో ఐదు మాత్రమే మంజూరు చేసి మిగిలిన మూడు కళాశాలలను సరైన వసతులు, 200 మంది పేషెంట్లు ఇతర సదుపాయాలు లేవని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లా ది కూడా ఒకటి..మా యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించిన మెడికల్ కళాశాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలి అని భువనగిరి డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షుడు మెరుగు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంజూరైన కళాశాలలను వెనక్కి తీసుకోవడం జిల్లా వాసులందరినీ విస్మయానికి గురిచేసింది అని ఆయన అన్నారు.జిల్లాలోని విద్యావంతులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాపరంగా ఎలాంటి ప్రముఖ విద్యాసంస్థలు లేక కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఈ ప్రాంతంలో లేనందువల్ల విద్యా విషయంలో కూడా దగ్గర్లో ఉన్న హైదరాబాద్ మీద ఆధారపడవలసి వస్తుంది.జిల్లాను విద్యా పరంగా అభివృద్ధి చేయడం కోసం ఈ ప్రాంత విద్యార్థులు ఇక్కడే వైద్య విద్యను అభ్యసించడం కోసం తక్షణమే ఈ ప్రాంతానికి మంజూరైన మెడికల్ కళాశాలను యదావిధిగా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చస్తున్నామన్నారు.

## ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలి వై వి



నడిగూడెం, ఫిబ్రవరి 8, వార్త మిర్రర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని,తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు ఏనుగులు వీరాంజనేయులు కోరారు.గత ప్రభుత్వాలు ఎత్తిపోతల పథకాలను నిర్వహిస్తానని హామీ ఇచ్చి అమలు చేయక పోవడంతో లక్షల ఎకరాల సాగుభూమి, బీడు భూములుగా మారాయని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సాగర్ ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించి,ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టుల ద్వారా చెరువులు నింపి వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని వీరాంజనేయులు కోరారు.



## ఎమ్మెల్యే కుంభంకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన మాజీ మార్కెట్

### కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 8యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ గురువారం రోజున భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానం చేయడం జరిగింది.



## మునుగోడు ఎస్ఐ వెంకట్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

### బహుజన సమాజ్ పార్టీ

### మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్

మునుగోడు,వార్త మిర్రర్ :మునుగోడు మండల ఎస్ఐ వెంకట్ ని గురువారం రోజు, బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్, నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎస్ఐ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి నేరాళ్ళ ప్రభుదాస్, అన్నేపాక శంకర్, చండూరు మండల అధ్యక్షులు నల్లగంటి మల్లేష్, గట్టుప్పల్ మండల బివిఎఫ్ కన్వీనర్ ప్రదీప్, వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడి ఆశ వర్కర్లకు నిత్యవసర వస్తువుల బహుకరణ

### భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 8యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ తమ సొంత నిధులతో ఉరి మీద ప్రేమతో 30,000/ ముప్పైవేల రూపాయల విలువగల వస్తువులు అంగన్వాడీ స్కూళ్లకు ఫ్యాన్,వేయింగ్ మిషెన్ పిల్లలకు పలకలు తదితర ఆట వస్తువులు అదేవిధముగా ఆశ వర్కర్లకు నిత్యం ఉపయోగ పడే వైద్య పరికరాలు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుర్కపెల్లి సురేందర్,విరమల్ల బాషయ్య,పబ్బు రమేష్,చెర్క ప్రేమ్,బైరు మల్లేష్,ఎర్వ కృష్ణ పబ్బు రాము తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి షాక్ చేవెళ్ల ఎంపీపీ పార్టీ మార్పు

### కారు దిగి కమలం గూటికి చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి



బీఆర్ఎస్ విధి, విధానాలు నచ్చక బీజేపీలో చేరేందుకు ఆసక్తి వారం రోజుల్లో పార్టీ మారేందుకు రంగం సిద్ధంచేవెళ్ల: ఫిబ్రవరి 08 (వార్త మిర్రర్): రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్ లు తగులుతున్నాయి. ఇదివరకే పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖ రాజకీయ నాయకులు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. ఇదే తరహాలో చేవెళ్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి కారు దిగి కమలం గూటికి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తున్నది. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత కలహాలు, కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు లేకపోవడంతో అసంతృప్తి సెగలు రగలడంతో పలువురు పార్టీ మారే ఆలోచనలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే తరహాలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి తన అనుచరవర్గం, సన్నిహుతులు, నాయకులతో త్వరలోనే బీజేపీ పార్టీలో చేరేందుకు సిద్ధమయినట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదేమైనా దేశంలో సకల జనుల హితం కోరే మోడీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరడం సఫలీకృతమవడంతో పలు రాజకీయ పార్టీలు బీజేపీలో చేరేందుకు క్యూ కడుతున్నాయనడంలో అతిశయోక్తి లేదని పలువురి విశ్లేషకుల భావన. ప్రస్తుతం చేవెళ్లలో రాజకీయ పరిణామాలు ఎలా ఉండబోతాయన్నది కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ఏ పార్టీ ప్రజల మన్ననలను చూరగొని తిరుగు లేని శక్తిగా అవతరించబోతుందో కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



## కేంద్ర పథకాలు అందరికి

## అందె విధంగా కార్యకర్తలు కృషి చేయాలి

### గావ్ చలో బస్తీ చలో

### కార్యక్రమం లో బీజేపీ మండల ఆధ్యక్షుడు అన్నవేని వేణు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు వాణిజ్య సముదాయల్లో ప్రచారం చేయడం జరిగింది, ఇందులో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు మాట్లాడుతూ గావ్ చలో కార్యక్రమం లో అన్ని గ్రామాల్లో ముఖ్య నాయకుల పర్యటన ఉంటుందని కేంద్ర పథకాలు అందరికి అందె విధంగా కార్యకర్తలు కృషి చేయాలనీ పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా ప్రజలతో మమేకం కావాలని కార్యకర్తలని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, ఇటిక్యాల గ్రామ అధ్యక్షుడు సుంకిశాల సత్యం, పాక్స్ ఛైర్మెన్ మహిపాతి రెడ్డీ, బూత్ అధ్యక్షులు భయ్యని అంజి, సంజీవ రెడ్డీ, సాయి, నరేష్, సీనియర్ నాయకులు రొట్టె శ్రీధర్, కిరణ్, వేణు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## వలిగొండలో ఘనంగా కుంభం జన్మదిన వేడుకలు

### సేవా దృక్పథాన్ని చాటిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 08

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోభువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 63వపుట్టినరోజు సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని లలిత కలెక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున సేవా ధృక్పథాన్ని చాటారు. జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి జననేత అనిల్ కుమార్ రెడ్డి పై అభిమానం చాటుకున్నారు.ఈ రక్తదాన శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా కోశాధికారి దేవనక అంజయ్య పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి నాయకులు కార్యకర్తలు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర మెడికల్ స్టోర్స్ యజమాని కొండూరు భాస్కర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ నూతి రమేష్ రాజు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు పండుగలు మరెన్నోజరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.రాజకీయాల్లో బాగా రాణించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజాభిమానంతో సుదీర్ఘకాలం రాజకీయ జీవితంలో కొనసాగాలని భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది ప్రజా సేవకు అంకితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనరసింహ ఎంపిటీసీలు కుందారపు యశోద కొమురయ్య పల్లెర్ల భాగ్యమ్మ రాజు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకటపాపిరెడ్డి మండల నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి బెలిదే నాగేశ్వర్ గరిసె రవి బత్తిని సహదేవ్ గంగాపురం సతీష్ గౌడ్ గుండు దానయ్య మహమ్మద్ అబ్దుల్ రావుప్ మామిడి నరేందర్ రెడ్డి సురేష్ రెడ్డి ఎలిమినేటి సత్యనారాయణ ఈతాప రాములు కాసుల వెంకన్న కొండూరు సాయి ఎమ్మె లింగస్వామి గంగాపురం దైవదినం రేఖల ప్రభాకర్ గౌడ్ బత్తిని లింగయ్య ఎమ్మె శేఖర్ యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు బత్తిని నాగేష్ పుసుకూరి లింగస్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అనిల్ యువసేన కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ధనార్జన మీద ఉన్న యావ ప్రజలపై లేదు

### మున్సిపల్ కార్మికుల తొలగింపు సరికాదు

### విష జర్వల,చికెన్ గున్యా తో ప్రజలు ఇబ్బందులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8రాయికల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ శాఖ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నాయకుల రమేష్ మాట్లాడుతూ గత పది పదిహేను రోజులుగా పురపాలక సంఘం లో జరుగుతున్న పాలకమండలి తీరు ధనార్జనే ధ్యేయంగా కనబడుతోంది అని, ప్రజలను పట్టి%శీ%చుకునే నాదుడే కరువైయ్యారు అని అవిశ్వాస తీర్మానం పేర ధనార్జన కోసం వ్యవహరిస్తున్నారని ప్రజలను పట్టుకునే వారే కరువయ్యారని అన్నారు. మున్సిపల్ కార్మికుల తొలగింపు సరికాదు గత నాలుగు సంవత్సరాల నుండి కనబడిన నిధుల కొరత ఇప్పుడే నిధులు లేవని దాదాపు 25మంది సపాయి కార్మికులను తొలగించడం సరికాదు అని దాంతో పరిశుభ్రత లేక మురికి కుపంగా మారింది అని అన్నారు తక్షణమే ఉపాధి కోల్పోయిన కార్మికుల అధికారుల పురపాలక సంఘం పాలకులు న్యాయం చేయాలని అన్నారు కుక్కలు కోతుల బెడద తో ప్రజలకు ఇబ్బంది పట్టణంలో త్రివమైన కుక్కల కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇండ్ల పై కోతులు దాడి చేస్తున్నాయని అని కుక్కలు కరవడం వలన గతంలో అనేక మంది ఆసుపత్రి పై పలు అయ్యారని అన్నారు. విష జార్వలు,చికెన్ గున్యా వ్యాప్తి రాయికల్ పట్టణంలో కాలనీలు అన్ని మురికి కుపంలా మారుతున్నాయని అని ఎక్కడి క్కడ దోమల బెడుద తో ప్రజలు విష జర్వలతో చికెన్ గున్యా తోఆసుపత్రుల పలు అవుతున్నారని అన్నారు,సంబంధిత అధికారులు మున్సిపల్ పాలకులు ,అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రజలకు కోసం ఎక్కడి వరకైనా వెళ్తాం అని మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి అన్నారుఈ కార్యక్రమంలో బాపురపు నర్సయ్య, పడి గెల రవి,మున్న మహమ్మద్ షాకిర్,రాకేష్ నాయక్, కొయ్యడి మహపాల్ , ఎద్దండి దివాకర్, తదితరులు పాల్గొన్నారు.



## లావాదేవీల కోసమే

## అవిశ్వాసం బుచి తీర్మనాలలో అవకతవలపై ఆగ్రహం

### చెత్త బండి పెట్రోల్ డీజిల్ పేర

### అవినీతి అని వాఖ్య ప్రెస్ మీట్ లో

### భాజపా పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8రాయికల్ పట్టణంలోని జెఏసి ప్రెస్ క్లబ్ లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లేడ ధర్మపురి మాట్లాడుతుఅవిశ్వాస తీర్మానం పేరా లావాదేవీల కోసం బి అర్ ఎస్ కౌన్సిలర్ లు బూచి చూపారనిప్రజలను తప్పు దోవ పట్టించి వాళ్ళ నాయకులతో లావాదేవీలు జరుపుకుని విరమించి ప్రజలను తప్పు దోవ పట్టించారని అన్నారు. పొంతన లేని తీర్మానాలు గతంలో ప్రతిపక్ష కౌన్సిలర్ లు హాజరయ్యి సమావేశ హాజరు పట్టికను వాడుకుని ఇష్టారీతిన తీర్మానాలు చేసుకున్నారు. ఒక దానికి ఒకటికి పొంతన లేని తీర్మానాలు చేసి కొన్ని చోట్ల పనులు చెయ్యక బిల్లులు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. చెత్త వాహనాల డీజిల్ పెట్రోల్ ఖర్చులలో అవినీతి చెత్త వాహనాల డీజిల్ పెట్రోల్ ఖర్చు లకు లక్షలాది రూపాయలను ఇష్టారీతినఅవినీతి చేశారని సంబంధిత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పందించి అధికారులతో విచారణ జరిపి చర్యలు తీసుకునేలా తగు చర్యలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సామల సతీష్, కిషన్ మోర్చ జిల్లా నాయకులు కుర్మా మల్లారెడ్డి,కోశాధికారి తోకల శంకర్ , బిజెవైఎం పట్టణ ఉపద్యాక్షులు సుమన్ ఎల్లా గౌడ్, రాహుల్, నరేష్, ఆర్మూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## బీడీ కార్మికుల సమస్యలు

## పరిష్కరించడంలో బిజెపి విఫలం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు

కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీడీ పరిశ్రమపై ఉక్కు పాదం మోపి కార్మికుల హక్కుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఏఐటీయూసీ అనుబంధ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు అన్నారుగురువారం రోజున సి ప్రభాకర్ భవన్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై అనేక ఆంక్షలు నిబంధనలు విధిస్తూ కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలైన సిగరెట్ కంపెనీలకు అప్పజెప్పాలని కుట్ర పనుతుందని అన్నారు బీడీ ఫ్యాక్టరీలో ఆకు బీడీ సరఫరా తంబాకు లాంటిపై జీఎస్టీ 28 శాతం విధించింది అన్నారు బీడీ కట్టప్ప 80% డేంజర్ గుర్తులు ముద్రించాలని విధించిందని అన్నారు. కేంద్రంలో ఈపీఎఫ్ వడ్డీ రేటును 12 నుండి 8 శాతం తగ్గించిందని అన్నారు వీడి సంక్షేమ పథకాలైన బీడీ స్కాలర్షిప్లు పీఎం ఆవాజ్ యోజన పథకం కింద వచ్చే ఇండ్లను కూడా మంజూరి చేయడం లేదన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు దేశ ప్రజలపై పెంచి బారం మోపిందన్నారుకనీస వేతనాల జియోల అమలు చేయాలని కనీస పెన్షన్ 10000 రూపాయలు ఇవ్వాలని బీడి రంగ యాక్ట్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల పాలన జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ సంయుక్తంగా నిర్వహించే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో ఆరు లక్షల మంది బీడీ కార్మికులు పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో టీఎస్ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సామల మల్లేశం ఎండి ముక్రం కొక్కుల శాంత కేవీ అనసూయ భోగ గోవర్ధన్ గోదావరి శ్రీనివాస్ రంగారెడ్డి భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

బచ్చన్నపేట వార్త మిర్రర్ ఫిబ్రవరి 08: బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పడమటి కేశవాపూర్ నాగిరెడ్డిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పడమటి కేశవాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా చల్ల సంతోష్ ఉపాధ్యక్షులుగా సుందు రవి ఎర్రోళ్ల శివ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నరసింహ కార్యదర్శి మధు యూత్ కమిటీ అధ్యక్షులుగా కాగిత గణేష్ ఉపాధ్యక్షులుగా బండి అశోక్ గిద్దల కరుణాకర్కార్యదర్శులుగా బండి నరేష్ ముత్యాల రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వచ్చే పార్లమెంట్ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ శాఖ కమిటీలు కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు వచ్చే విధంగా పనిచేయాలని మండల సమన్వయ కమిటీ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ నూకల బాల్రెడ్డి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

### మైనార్టీ జిల్లా నాయకులు మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఆధ్వర్యంలో

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 08

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావూఫ్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అనిల్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వికలాంగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండు దానయ్య గౌడ్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ సమద్ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ షారాజు కిష్టయ్య మామిడి నరేందర్ రెడ్డి కళ్లెం వెంకటేశం బైరు నాగేష్ గౌడ్ నోముల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కూలి పనికి వెళ్లిన వివాహిత అదృశ్యం



శంకర్పల్లి: ఫిబ్రవరి 08: (వార్త మిర్రర్): కూలి పనికి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మునిసిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డు నందు గల రైస్ మిల్లు వద్ద నివాసం ఉండే రాచూరి జయమ్మ (24) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేది. జనవరి 27వ తేదీన ఉదయం పనికి వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరింది. గత 12 రోజుల నుండి చుట్టుపక్కల, బంధువులు,తల్లి గారింటి వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. మహిళ చామన చాయ రంగు, నల్లటి జుట్టు, గుండ్రని ముఖం, బ్లూ కలర్ టాప్ రెడ్ కలర్ లెగ్గిన్ ప్యాంటు ధరించి ఉన్నదని సీఐ తెలిపారు. వివాహిత తల్లి ఎల్లమ్మ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.




## తక్షణమే కేంద్ర ప్రభుత్వం కృష్ణానది జలాలలో తెలంగాణ న్యాయమైన వాటా తేల్చాలి: టీజేఎస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి

మిర్యాలగూడ ,ఫిబ్రవరి :-8 (వార్త మిర్రర్)తక్షణమే కేంద్ర ప్రభుత్వం కృష్ణానది జలాలలో తెలంగాణకు దక్కవలసిన న్యాయమైన వాటా తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని నల్గొండ జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షులు పన్నాలగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కృష్ణా జలాలలో న్యాయమైన వాటా కేంద్ర ప్రభుత్వ వివక్షత టిఆర్ఎస్ నిర్లక్ష్యం దగాపడ్డ నల్లగొండ లో ఈనెల 11 న జరుగు సదస్సు పోస్టర్ను జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం బిల్లు 2014లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి హామీలను ఇచ్చింది రాష్ట్రస్థాయి సంస్థలను, ఆస్తులను విభజించడానికి ,ఉద్యోగుల పంపిణీ ,కృష్ణ జలాలలో తెలంగాణకు, న్యాయమైన వాటాకు హామీనిచ్చింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం హామీలను అమలు చేయలేదు గత పదేండ్ల కెసిఆర్ పాలనలో ఏనాడు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది లేదు, విభజన హామీల అమలు కోసం పోరాడింది లేదు అన్నారు. నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు గత పది సంవత్సరములో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా నల్గొండ జిల్లాను బీడు భూములుగా తయారుచేసి ఇప్పుడు నల్లగొండ జిల్లా పై కృష్ణ జలాలకు సంబంధించి మొసలి కన్నీరు కాస్తున్నారు కేసీఆర్ని విమర్శించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం వస్తున్నారు . కావున నల్గొండ పార్లమెంట్ స్థాయిలోని ప్రజాస్వామ్యవాదులు, ఉద్యమకారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీర నాయక్, పగిళ్లఆంజనేయులు, ముఖ్య అనిల్, వల్కి క్రాంతి కుమార్, సైదా నాయక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## హయత్ నగర్(1) డిపో ఆర్టీసీ ఐ.ఎన్.టి.యు.సి నూతన కమిటీ ఎన్నిక

### ప్రెసిడెంట్ బి.ఎస్.ఎస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చక్రపాణి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్( 1) డిపోలో ఆర్టీసీ ఐ.ఎన్.టి.యూ.సీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ రాజు రెడ్డి పాల్గొన్నారు ఐ.ఎన్.టి.యు.సి నూతన కమిటీ ప్రెసిడెంట్ గా బి.ఎస్.ఎస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా చక్రపాణి, సెక్రటరీ డి వెంకటేష్, ట్రెజరర్ డి ఇంద్రారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎం గంగాధర్, మరియు ఉపేంద్ర హైమావతి, అసిస్టెంట్ సెక్రటరీ రమణ ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు టీ.వీ రెడ్డి, నేతి కార్ శ్రీనివాస్ ఎమ్మెస్ రెడ్డి కేజే కుమార్ అన్నపూర్ణ సుమతి సుజాత ముత్యాలు తదితరులు పాల్గొన్నారు



## గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించాలి లితహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలో రూ.500లకు వంట గ్యాస్ సిలిండర్ గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను జాగ్రత్తగా, పారదర్శకంగా గుర్తించాలని తహసీల్దార్ ఎన్. హరిబాబు కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతువేదికలో జరిగిన గ్రామపంచాయతి కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అర్హులైన వారి వంట గ్యాస్ కనెక్షన్ నెంబర్ సేకరించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులను గుర్తించాలని ఆయన అన్నారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర బంజారా ఉద్యోగుల సంఘం డైరీలు, క్యాలెండర్లను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ డైరీ క్యాలెండర్ అందరికీ ఉపయోగకరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, సైదనాయక్, మక్ల నాయక్, శ్రీనునాయక్, సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదోద్దీన్,ఎండీ.అస్లం, మంద సైదులు, జంగ లక్ష్మణ్ యాదవ్, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, మని తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిట BAC మెంబర్ గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియామకం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 : తెలంగాణ శాసన సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్ గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నియమించారు.బుధవారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్ గా నియమించారు. వీరితో పాటు చైర్మన్ గా గడ్డం ప్రసాద్ మిగతా తొమ్మిది మందిని శాసన సభ వ్యవహారల సలహా కమిటీ సభ్యులుగా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని, పొన్నం ప్రభాకర్ ని, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని,కడియం శ్రీహరిని, అక్బరుద్దీన్ ఓవైసీని, కునమనేని సాంబశివ రావ్ లను సభ్యులుగా నియమించారు.ఇందుకు గాను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## నిద్రావస్థలో ఇంటర్బోర్డుఉన్నతాధికారులు

### డీఐఈఓ అవినీతి అక్రమాల లో ఉన్నతాధికారుల వాటా ఎంతో సమాధానం చెప్పాలని డిమాండ్

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

దేవరకొండ ఫిబ్రవరి 08 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ మాట్లాడుతూ నలగొండ జిల్లా ఇంటర్ బోర్డు అధికారి డి ఐ ఈఓ అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా సూర్యాపేట జిల్లాలో పరీక్షల నిర్వహణ లో సీనియార్టీ పాటిస్తున్న నల్లగొండ జిల్లాలో మాత్రం పూర్తి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ డిఐఓ కేవలం ఉత్సవ విగ్రహం లాగా కూర్చొని వచ్చే ఆర్థిక లావాదేవీల పని మాత్రంమే చూసుకుంటున్నారు. పరీక్షల నిర్వహణ డ్యూటీ నుంచి పక్కకు తప్పుకొని %శ్రీ% డిఈసీ కమిటీలకు అప్పగించి చేతులు దులుపుకున్నారు. నల్లగొండ జిల్లా డిఐఈఓ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ప్రతిరోజు పత్రికల్లో వస్తున్న కనీసం తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి గారు ఏమాత్రం పట్టించుకోకపోవడం చూస్తుంటే నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్య వ్యవస్థలో ఇంటర్ బోర్డు కార్యదర్శి పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.డీఐఈఓ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా డీఐఈఓ ఇంటర్ బోర్డు కార్యదర్శి గారినీ మేనేజ్ చేసుకున్నాను అంటు తప్పుడు ప్రచారం చేస్తున్నాడు.కావున తక్షణమే నల్గొండ జిల్లా డిఐఈఓ పైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగోండ జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.నల్గొండ జిల్లా డిఐఈఓ అక్రమాల చిట్టాతన సొంత కారును కిరాయి వాహనం గా నకిలీ సర్టిఫికెట్ల సృష్టించి ప్రభుత్వ ఖజానాకు చిల్లులు పెట్టి లక్షల రూపాయలు మింగారు.నల్లగోండ జిల్లా లో ప్రతి కళాశాల లో అధ్యాపకుల మధ్య విభేదాలు సమన్వయం చేయడంలో నిర్లక్ష్యం.మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ రామకృష్ణ లెక్చరర్ రూల్స్ ప్రకారం సీఎల్వాడుకున్న అతని జీతం కరోనా సమయం లో ఆపినారు.హైకోర్ట్ జీతం చేయాలని చెప్పిన ప్రిన్సిపాల్ డీఐఈఓ వద్దన్నాడని ఇప్పటికీ ఆపినారు.ఈ సమస్య ను డీఐఈఓ పరిష్కారం చేయలేరు అని ఆయన అన్నారు.హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళ లెక్చరర్ ను ప్రిన్సిపాల్ వేధిస్తున్నాడని చెప్పిన ప్రిన్సిపాల్ కి పూర్తి గా సహకరించిన డిఐఈఓ హాలియాలో మరోక లెక్చరర్ కు దొంగ సర్టిఫికెట్ల వున్నా కనీసం ఎంక్వైరీ చేయదువిచారణ కు వచ్చిన అధికారుల ను సైతం వేదించాడు.సాగర్ లో దొంగ సర్టిఫికెట్ల తో లెక్చరర్ జీతం ఆపి 8నెల లు జీతం ఆపి గత5రోజుల క్రితం ఏవీధంగో చేస్తారు.దేవరకోండ లో లెక్చరర్ లు తగాదాలు పడి రోడ్లమీద కొట్టుకుంటున్న వెళ్ళీ విచారణ జరిపి లెక్చరర్ ల దగ్గర డబ్బు లు తీసుకోవడం జరిగింది.డిండీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి కబ్జా కు గురీ అవుతున్న ఆ సెటర్ల దగ్గర2లక్ష చోప్పన డబ్బు కోర్టు వాళ్ళు వచ్చి రాగానే మాకు తెలియదు అని చెప్పి ఒక్కోక్క సెంటర్ వద్ద తీసుకున్నారు.దేవరకోండలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దొంగ సర్టిఫికెట్ల తో ఉద్యోగం చేస్తున్నా పట్టించుకోరు.డిండి వేంకటేశ్వర ఒకేషనల్ కళాశాల లో విద్యార్థులు లేకుండా ప్రాక్టికల్స్ లోమార్కులు మార్కులు వేయడం జరిగింది.ఎంగ్జామినర్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు.మేము డిఐఈఓ తోమాట్లాడుకున్నామని తప్పుడు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, దేవరకొండ మల్లేపల్లి,చింతపల్లి, డిండి, పి.ఎ పల్లి కార్యదర్శులు కాట్రావత్ దేవేందర్,మల్లిగారి శివ, చరణ్,బుషరాజు రాము,మహేష్,దున్న రవి తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి చిరుసన్మానం చేసిన మోటకొండూర్ కాంగ్రెసు పార్టీ మండల కమిటీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 : గురువారం రోజు యాదగిరిగుట్ట లోని ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మోటకొండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ గెలిచిన రెండు నెలలకే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తున్న ప్రియతమ నాయకులు బిర్లా ఐలయ్య మూటకొండూరు మండల కేంద్రానికి అభివృద్ధికి నోచుకోనటువంటి కొన్ని కాలనీల కు ఎమ్మెల్యే మండల కేంద్రానికి 25 లక్షల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ చిరు సన్మానం. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, మండల కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బల్దా రామకృష్ణ,మోటకొండూరు మండల నాయకులు భూమండ్ల శ్రీనివాస్, ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, జూకంటి మధు తదితరులు పాల్గొన్నారు.



## హయత్ నగర్(1) డిపో ఆర్టీసీ ఐ.ఎన్.టి.యు.సి నూతన కమిటీ ఎన్నిక

### ప్రెసిడెంట్ బి.ఎస్.ఎస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చక్రపాణి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్( 1) డిపోలో ఆర్టీసీ ఐ.ఎన్.టి.యూ.సీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ ఐ.ఎన్.టి.యు.సి. ఎస్ డబ్ల్యూ యు ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి, జనరల్ సెక్రటరీ రాజు రెడ్డి పాల్గొన్నారు హయత్ నగర్ డిపో ఐ.ఎన్.టి.యు.సి నూతన కమిటీ ప్రెసిడెంట్ గా బి.ఎస్.ఎస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా చక్రపాణి, సెక్రటరీ డి వెంకటేష్, ట్రెజరర్ డి ఇంద్రారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎం గంగాధర్, మరియు ఉపేంద్ర హైమావతి, అసిస్టెంట్ సెక్రటరీ రమణ ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు టీ.వీ రెడ్డి, నేతి కార్ శ్రీనివాస్ ఎమ్మెస్ రెడ్డి కేజే కుమార్ అన్నపూర్ణ సుమతి సుజాత ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన గ్రామ ప్రత్యేక అధికారి ఎం సునీల్ ప్రసాద్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఐబీ డిఈఈ ఎం సునీల్ ప్రసాద్ బుధవారం రోజున ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలులో మొదటి రోజు గ్రామ పంచాయతీలోని రోడ్లన్నీ పరిశీలించి, గ్రామంలో నీటి సరఫరా గురించి వివరాలు గ్రామ పంచాయతీ సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులను కూలీలు పనిచేసే ప్రాంతానికి వెళ్లి పరిశీలించి కూలీలతో పనులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు పలు సూచనలు చేశారు.గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించారు. వీరివెంటా పంచాయతీ కార్యదర్శి రమేష్,ఏఫ్ఏ రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## పల్లెర్ల జడ్పీ హైస్కూలులో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కోసం 5000/-రూ,, లు డొనేట్ చేసిన ఎలిమినేటి మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో గురువారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ (అల్పాఆహారం) కోసం ఎలిమినేటి మహేందర్ రెడ్డి 5000/- రూ,,లు ఆర్థిక సహాయం (డొనేట్) చేసినందుకు ప్రధానోదపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి కష్టపడి చదివి,ఉన్నతస్థాయికి ఎదగాలని వారు కోరారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ బిజెపి నాయకులు తుమ్మల మురళీదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 : యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు ఆత్మకూరు(ఎం)వాస్తవ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, ముక్కామల గణేష్, గోషిక సురేష్ , కందికట్ల గిరిబాబు, గుండు రామకృష్ణ, ముక్కామల మత్స్యగిరి, బిజెపి గ్రామ శాఖ నాయకులు పాల్గొనడం జరిగింది.





## ఈనెల13న నల్లగొండ లో జరిగే భారీ బహిరంగ సభ కోసం భువనగిరి నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 13న నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , చొప్పదండి మాజీ శాసనసభ సభ్యులు సుంకే రవి శంకర్ , రాష్ట్ర నాయకులు జిట్ట బాలకృష్ణ రెడ్డి , టౌన్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ మరియు మండల స్థాయి బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో కనీస పెన్షన్ వెయ్యికి పెంపు

మందమర్రి ఫిబ్రవరి 8: వార్త మిర్రర్ ప్రతినిధి

బొగ్గు గని కార్మికులకు త్వరలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు అమల్లోకి వస్తుందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్(బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బిఎంఎస్ బొగ్గు క్షేత్ర ఇంచార్జ్, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి మంగళవారం ఢిల్లీలో బొగ్గు శాఖ కార్యదర్శి అమృతలాల్ మీనా ను కలిసి, గత సిఎంపిఎఫ్ బోర్డు సమావేశంలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలకు పెంచాలని తీసుకున్న నిర్ణయం అమలుకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. దీనిపై బొగ్గు శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించి, త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరైన కళాశాలను కొడంగల్ తీసుకుపోతే ఊరుకునేది లేదు

### ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి ప్రెస్ మీట్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 :యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బిఆర్ఎస్ భవన్ లో ప్రెస్ మీట్ సందర్భంగా మాట్లాడుతూ...కేసీఆర్ గారి పాలనలో ప్రతి మూల అభివృద్ధి చేయాలని సంకల్పించారు.యాదాద్రి ఆలయాన్ని 55ఏళ్లు కాంగ్రెస్, టీడీపీ ఒక్క రూపాయి ఇవ్వలేదు.కానీ కేసీఆర్ 1250కోట్లు కేటాయించి ఈ తరంలో అద్భుతమైన దేవాలయాన్ని పునః నిర్మాణం చేశారు.ప్రపంచ స్థాయిలో గ్రీన్ ఆఫీల్ అవార్డు సైతం ఇచ్చారు.దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రానికి ఐదు అవార్డులు వచ్చాయి.ప్రపంచ ఖ్యాతి అబ్బురపడే విధంగా అభివృద్ధి చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నలుగురికి ఆదర్శంగా ఉండాలే కానీ.. అసయించుకునే విధంగా పాలన చేస్తున్నారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేసీఆర్ గత ప్రభుత్వంలో వైద్య కళాశాల మంజూరు చేయించాం.భువనగిరి జిల్లాకు వైద్య కళాశాల మంజూరి చేయించాం.బీబీనగర్ లో ఎయిమ్స్ ఉన్నప్పటికి యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాలను తీసుకువచ్చాం.యాదాద్రి దేవాలయానికి వచ్చి, వెళ్లె భక్తుల సౌకర్యార్థం 100పడకల ఆస్పత్రిని 2022 నవంబర్ 29లో శంకుస్థాపన చేసుకున్నాం.యాదాద్రీశుడి పేరుపై వైద్య కళాశాల ఆ వెంటనే జీవో నంబర్ 85తో 5జూలై 2023లో మంజూరీ చేయించాం. శంకుస్థాపన చేయాలని అనుకున్నప్పటికి స్థలం లేక శంకుస్థాపన చేయలేదు.సర్వే నంబర్ 64ను గుర్తించి అక్కడ నిర్మాణం చేయాలని అనుకున్నాం. 20ఎకరాలు మెడికల్ కళాశాలకు అప్పటి కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ మెడికల్ కళాశాల కావాలంటే నిధులు కేటాయించి, నిధులు మంజూరు చేయాలి కానీ.. కొడంగల్ వైద్య కళాశాల కోసం యాదాద్రికి కేటాయించిన దానిని ఎలా తీసుకెళ్తారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరైనా కళాశాలను తీసుకెళ్తె ఊరుకునేది లేదు. జీవోను తుంగలో తొక్కి.. కొడంగల్ కు తీసుకుపోతే ఊరుకోం.ప్రభుత్వం మీదే కాబట్టి ఇక్కడ మంజూరైనా వైద్య కళాశాలను తీసుకుపోవద్దు. మెడికల్ కళాశాలకు 300పడకల ఆస్పత్రి ఖచ్చితంగా ఉంటుంది. దూరదృష్టితోనే సర్వే నంబర్ 64లో మెడికల్ కళాశాల కోసం స్థలం చూశాం. 20ఎకరాలు సరిపోక పోతే మిగిలిన స్థలంలో నిర్మాణం చేసుకోవచ్చని ఆలోచించాం.ఈ నెల చివరి వరకు అనుకూలమైనా నిర్ణయం వస్తుందని అనుకుంటున్నాం. అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లాలి. కొడంగల్ ప్రజలే కాదు.. యాదాద్రి ప్రజలు కూడ ఉన్నారని గుర్తుంచుకోండి.త్వరితగతిన 100పడకల ఆస్పత్రి, వైద్య కళాశాలను నిర్మాణం చేయాలి.మార్చి1వ తేదీ వరకు వైద్య కళాశాల ఉంటుందని ప్రకటించకుంటే స్వయంగా రిలే నిరహార దీక్ష చేస్తాం. ఈ ప్రాంతం మీద ప్రేమ, చిత్త శుద్ధి ఉంటే వైద్య కళాశాల ఉండాలని కాంగ్రెస్ నాయకులు సైతం పట్టుపట్టాలి.ఇక్కడ వైద్య కళాశాల ఉంటే వేల ఉద్యోగాలు ఉండటంతో పాటు వేల ప్రాణాలు కాపాడొచ్చు. ఆలోచన ప్రతి ఒక్కరు చేయాలి. 1వ తేదీన నిర్ణయం తీసుకొని, కార్యచరణ చేపడతాం.

## విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

### "23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మరియు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 08 : భువనగిరి పట్టణ 23వ వార్డులో పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు జనహృదయనేత కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ,భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్ చిస్తి , కౌన్సిలర్ రేణుక ప్రదీప్ పాల్గొని విద్యార్థులతో కేక్ కట్ చేసి విద్యార్థులకు భోజనం వడ్డించి పిల్లలతో కలిసి కూర్చొని భోజనం చేసి మాట్లాడుతూ భువనగిరి గడ్డపై 40 ఏళ్ల చరిత్రను తిరగరాసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన జన హృదయ నేత అన్నా అంటే నేనున్నానంటూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గత పది సంవత్సరాల నుండి నిత్యం భువనగిరి నియోజకవర్గంలోని పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తూ కరోనా కష్టకాలంలో కరోనా పేషెంట్లకు ఆక్సిజన్ సిలిండర్ అంబులెన్స్ సర్వీస్ డ్రైఫ్రూట్స్ కిడ్స్ మెడికల్ కిడ్స్ తన సొంత ఖర్చులతో కుంభం ఫౌండేషన్ ద్వారా అందించిన మహోన్నతమైన వ్యక్తి కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గంలో ప్రధాన సమస్యలపై టిఆర్ఎస్ ప్రభుత్వంపై అనేక ప్రజా ఉద్యమాలు చేస్తూ బీబీనగర్ నిమ్స్ హాస్పటల్ లో పేద ప్రజల కోసం వైద్యం సేవలను వెంటనే ప్రారంభించాలని బీబీనగర్ నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర చేసి ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించిన వ్యక్తి కుంభం అనిల్ కుమార్ రెడ్డి. నియోజవర్గంలో బునాదిగాని కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, సంగెం జూలూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాట్ల కోసం అనేక ప్రజా ఉద్యమాలు కూడా చేయడం జరిగింది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ప్రజలు గుర్తించి 2023 అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని 27 వేల ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. రానున్న రోజుల్లో లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నతమైన పదవులు పొందాలని ఆ భగవంతున్ని ప్రార్థించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు గోపి బాబు బర్రె నరేందర్ కసరబోయిన సాయి దాసరి మధు తోట మహేందర్ పట్నం వేణు నువ్వుల రాజు నక్కల జగదీష్ బర్రె క్రాంతి ప్రభాకర్ పోచయ్య గాయపాక స్వామి గోపే రాజు రేవంత్ సాయి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### మరిన్ని కొత్త ఉద్యోగాలు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

### డిపెండెంట్ల ఉద్యోగ అర్హత వయస్సు సడలింపుకు కృషి

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ప్రజా పాలనలో సింగరేణిలో కొత్త ఉద్యోగాలు,గనులు

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




మందమర్రి ఫిబ్రవరి 8: వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇస్తామన్న మాటను వెంటనే నిలుపుకున్నామని,ఇంతకుముందు వైద్య శాఖలో సుమారు 7000 ఉద్యోగాలు కల్పించగా, సింగరేణిలో 441 ఉద్యోగాలను కల్పించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బుధవారం జరిగిన సింగరేణిలో కొత్త ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సైతం హాజరయ్యారు.ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో మాదిరిగా కాకుండా సింగరేణిని కార్మికుల సంస్థగా రూపుదిద్దుతున్నామన్నారు. ప్రతి ఏడాది సింగరేణిలో కొత్త ఉద్యోగాలను కల్పిస్తూ,పూర్తి స్వేచ్ఛ కల్పిస్తామని తెలిపారు.గత ప్రభుత్వం ప్రశ్నించే ప్రతి వారిపైన కేసులు పెట్టి,వేధించిందని ఆరోపించారు.కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి ప్రాంతంలో సింగరేణి నిధులతో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంచడానికి గల అవకాశాలు తప్పక పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాటకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు.అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,సింగరేణి ప్రాంతంలో పుట్టి పెరిగిన తనకు కార్మికుల కష్టసుఖాలు తెలుసునని తెలిపారు.సింగరేణిని మరింత పటిష్ట పరుస్తామని, కొత్తగా గనులు తేరుస్తామని, సింగరేణి నీ ప్రైవేటీకరణ నుండి కాపాడుతామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు ఎవరు ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు.ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వం ఇప్పుడు మీ ముందుకు వచ్చిందన్న విషయాన్ని తెలియజేయడానికే హైదరాబాద్ నగరంలో కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.ప్రత్యేక అతిథి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు కోల్పోయిన హక్కులను ,సంక్షేమాన్ని తిరిగి అందించడమే తమ ధ్యేయమని,సింగరేణికి మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు.ఈసందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సింగరేణి అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి అనేక సూచనలు చేశారు.సింగరేణి చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి, ఇందన శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి,సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే వినోద్, కోవా లక్ష్మి, పాయం వెంకటేశ్వర్లు,ఠాకూర్ మక్కన్ సింగ్,కొక్కిరాల ప్రేంసాగర్ రావు, డాక్టర్ మట్ట రాఘవయ్య,సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్,సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణ,ఎన్వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి,కో ఆర్డినేషన్ జనరల్ మేనేజర్ ఎం సురేష్,మార్కెటింగ్ జనరల్ మేనేజర్ దేవేందర్,పర్సనల్ జనరల్ మేనేజర్ బసవయ్య,హనుమంతరావు లు పాల్గొన్నారు.

# విద్యతోనే మహిళల ఆర్థికాభివృద్ధి

### జడ్పీ సిఈఓ కాకరాల నరేందర్






మందమర్రి ఫిబ్రవరి 8: వార్త మిర్రర్ ప్రతినిధి విద్యతోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని,విద్య ఆర్జన వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తోడ్పడుతుందని జడ్పీ సీఈఓ కాకరాల నరేందర్ అన్నారు.లయన్స్ క్లబ్ మంచిర్యాల గౌతమి నగర్ సహకారంతో జిల్లా వయోజన విద్యాశాఖ అధ్వర్యంలో గురువారం పట్టణంలోని శ్రీపతి నగర్ లో ఏర్పాటుచేసిన వయోజన విద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా వయోజనులతో అక్షరాలను దిద్దించి,అక్షరబ్యాసం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నతంగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలకు ఓపిక ఎక్కువ అని, వారు అనుకున్నది సాధించేంత వరకు విశ్రమించరని,మహిళల పట్టుదలకు అది నిదర్శనమన్నారు.సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే స్వయం ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. మహిళలు కుట్టు మిషన్ నేర్చుకొని, ఆర్థికంగా బలపడాలని కోరారు.మందమర్రి చైతన్యవంతమైన ప్రాంతమని, ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో, ఉద్యమాల్లో ముందు ముందుండి పోరాడారని గుర్తు చేశారు. వయోజనులు విద్యను అభ్యసించడంతో సమాజంలో గౌరవం పెరుగుతుందని, ఎవరిపైన ఆధారపడే అవకాశం ఉండదని తెలిపారు.జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ, విద్యకు వయస్సుతో పనిలేదని, చదువుకునేందుకు వయోజనులు ముందుకు రావాలని కోరారు. మహిళలకు విద్య అనేది ఆయుధమని,విద్యతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి గాదరాజు కల్పన, మున్సిపల్ డిప్యూటీ ఈఈ మిట్టపల్లి సుమతి, మెప్మా టిఎంసి ఏనుగు రఘురామ్, డిస్ట్రిక్ట్ కోర్ టీమ్ యూత్ అండ్ స్పోర్ట్స్ సభ్యుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, లయన్స్ క్లబ్ మంచిర్యాల గౌతమి అధ్యక్షుడు భీమా మల్లేశ్,కోశాధికారి బొద్దున ఉదయ్ కిరణ్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఉస్కమల్ల రాజేంద్ర ప్రసాద్, లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి అధ్యక్షురాలు, డిఆర్పి బండ శాంకరీ, డిఆర్పి లు అశోక్ రావు, కొండు జనార్ధన్, వెంకటేశ్వర్లు, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పులేటి నరేష్, కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం నిర్వహకురాలు ఉప్పులేటి గోపిక,శిక్షకురాలు ఉప్పులేటి శారద, స్థానికులు రామసాని సోమయ్య, రామసాని శేఖర్, మంతెన సదానందం, అంతడుపుల మధుకర్ లు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశాల సందర్భంగా నైనా ఆర్టీసి కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

### రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్ (స్ .డబ్ల్యూ.యు) ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి విజ్ఞప్తి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి హాయత్ నగర్ 1 డిపో జనరల్ బాడి సమావేశాకి కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను నుద్దఘిశిస్తూ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసిని ప్రభుత్వంలో విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, 2017, 2021 సంవత్సరాలలో రావలసిన వేతన ఒప్పందాలను వెంటనే అమలుచేసి అరియర్స్ చెల్లిస్తామని, కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతిస్తామని. వారి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వాటిని వెంటనే అమలు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్టీసి కార్మికులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కె రాజిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి 31న ఆర్టీసి కార్మికులకు తీపి కబురు చెప్తారని. రవాణా మంత్రి ప్రకటించారు. ఆ మీటింగ్ క్యాన్సిల్ అయి ఫిబ్రవరి 3న జరుగుతుందని, అందులో ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. మేడారం లో 2 రోజుల లోపు ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఇప్పుడు మరోసారి ప్రకటించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 10 సం?లలో ఏ ఒక్క ఆర్థిక సమస్య పరిష్కారం కాకపోగా, 2013 నాటి జీతాలే పొందుతున్నామన్నారు ఒక్క పైసా ఖర్చు లేని కాంగ్రెస్ మేనిఫెస్టో లో పేట్టిన వెల్ ఫేర్ కమిటీలను రద్దు చేయక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అపాయింట్ తేది ప్రకటిస్పూ జి ఓ ఇవ్వాలన్నారు.విలీన కమీటీలో యూనియన్ల కు ప్రాతినిధ్యం కల్పించి విధి విధానాలను రగపొందించాలని , మంత్రివర్యులకు విజ్ఞప్తి చేసారు యాజమాన్యం అనుసరిస్తున్న విధానం వలన సిసిఎస్ మూసివేత వైపు నెట్టబడుతున్నది. పి.ఎఫ్ ట్రస్ట్ కు డబ్బులు చెల్లించనందున హయ్యర్ పెన్షన్ కోసం రావలసిన డిమాండ్ నోటీసులు రావడం లేదు. 2013 వేతన ఒప్పందం అరియర్స్ నేటికీ చెల్లించలేదు. 173 నెలల డి.ఎ అరియర్స్ చెల్లించలేదు.ఆర్టీసీ అభివృద్ధికి 2024-25 వార్షిక బడ్జెట్లో ఆర్టీసికి 3% నిధులు కేటాయించాలని, కార్మికుల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఒన్ టైమ్ సెటిల్మెంటు క్రింద నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.



## చెస్ పోటీలను విజయవంతం చేయండి

మందమర్రి ఫిబ్రవరి 8: వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర చెస్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య,టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ రవీందర్ లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 11న ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈపోటీలు నిర్వహించడం జరుగుతుందని, పోటీలో గెలుపొందిన విజేతకు ఎస్ఆర్ఆర్ సౌజన్యంతో 5వేల రూపాయల నగదు బహుమతి అందజేయడంతో పాటు ఏజ్ గ్రూప్ నందు 9,11,13,15 సంవత్సరాలలోపు బాల బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని వివరించారు.పోటీలో పాల్గొనేందుకు సీనియర్లు 150 రూపాయలు, జూనియర్లు 100రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు చీఫ్ ఆర్బీటర్ అంబాలా కల్పనా సెల్ నెంబర్ 9030885774,8978146456 లను సంప్రదించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి ఆదివారం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి నైపుణ్యం కలిగిన చదరంగం కీరకారులకు ఓపెనింగ్ లతో కూడిన ఆటను అలవర్చుకునే విధంగా జిల్లా ర్యాంకింగ్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మందమర్రి ఫిబ్రవరి 8: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ప్రాంతంలోని స్థానికులకు సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు ఇవ్వడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ, సింగరేణిలో స్థానికులకు 80 శాతం ఉద్యోగ కల్పనకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు తక్కువ ఉండటం వల్ల స్థానికులు అనేక ఇబ్బందులు పడ్డారని, గత 30 ఏళ్లుగా స్థానిక యువకులు పడుతున్న బాధలను చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అర్థం చేసుకొని, సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి స్థానికులకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన స్పందించి, సింగరేణి యువకులు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, వెంటనే ఆ విధంగా చర్యలు తీసుకోవడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని,నాయకులు కనకం రాజు, దుర్గం ప్రభాకర్, ఎండి సుకూర్, బుర్ర ఆంజనేయులు గౌడ్, బూడిద శంకర్, వడ్లూరి సునీల్ కుమార్, ఆకుదారి శ్రీనివాస్, ఎర్ర రాజు, రాయబారపు కిరణ్, గడ్డం శ్రీనివాస్, రెడ్డి ఐలయ్య, శేఖర్, మహిళా నాయకురాలు రాధ,స్రవంతి, శ్రీలత, సమత, సుమలత, రాజేశ్వరి, కనక లక్ష్మీ, లావణ్య,నాయకులు రాచర్ల గణేష్, కొత్తపల్లి రాయమల్లు, రంజిత్, భూకాల సంతోష్, శివప్రసాద్ లు పాల్గొన్నారు.



## కెమిస్ట్ డ్రగ్గిస్ట్స్ యజమానులతో ఎస్పీ సమావేశం

ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు లిజిల్లా ఎస్పీ చందనా దీప్తి మిర్యాలగూడ ,ఫిబ్రవరి:-8 (వార్త మిర్రర్) ఎటువంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల యాజమాన్యాలు మత్తు కలిగించే టాబ్లెట్లు ఇంజక్షన్లు, సిరప్స్ ఇక్కడ ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ చందనా దీప్తి మెడికల్ షాప్ యాజమాన్యాలను హెచ్చరించారు. గురువారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్స్ యజమానుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి మెడికల్ షాప్ యజమానులు సంబంధిత నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించుటకు నియమ నిబంధనల ప్రకారం లైసెన్స్ ఉండాలని లైసెన్స్ ప్రకారమే మందులు విక్రయించాలని తెలిపారు.ఎలాగైతే షెడ్యూల్ %ఎ,ఎ1,శ% ప్రకారం సంబంధిత లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే సంబంధిత మందులు విక్రయించాలని అన్నారు. ఏవరైన డ్రగ్ లైసెన్స్ లేకుండా ఔషధాలను విక్రయించిస్తే స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. 18(సి) ప్రకారం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940లోని సెక్షన్ 27( ప్రకారం సంబంధిత లైసెన్స్ ప్రకారం బిల్ నంబర్,డాక్టర్ పేరు, వినియోగదారుని పేరు డ్రగ్ పేరు, అన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలి లేని యడల శిక్షారులు అవుతారని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు నిబంధన ప్రకారం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ దాసు,సిఐలు రుద్వీర్ కుమార్,శ్రీను,కెమిస్ట్ డ్రగిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేంకటపతి మరియు మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.



## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని సీఎం కోరిన ఎమ్మెల్యేలు

దేవరకొండ ఫిబ్రవరి 08 వార్త మిర్రర్ :ఈనెలలో 15 న ఎల్బీ స్టేడియం నందు జరిగే సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని గురువారం నాడు అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గిరిజన ఎమ్మెల్యేలు కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈసందర్భంగా జయంతి ఉత్సవాలకు 20 కోట్ల రూపాయలు విడుదల చేయాలని వారిని కోరారు. సేవాలల్ మహారాజ్ జయంతిని సెలవుదీనం గా ప్రకటించాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కలిసి కోరారు.ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో మహబూబాబాద్.ఎమ్మెల్యే మురళి నాయక్.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్.మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు...

## కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు గొంగిడి దంపతుల తోటే ప్రయాణం

### "బిఆర్ఎస్ పల్లెర్ల గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి08 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి వారి నివాస గృహంలో మాట్లాడుతూ నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్ నాయకత్వంలో గొంగిడి దంపతుల అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు . రాబోయే ఎన్నికల్లో అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు . ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలను మభ్యపెట్టి వచ్చిన ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు . ముఖ్యమంత్రి హొదాలో వున్న రేవంత్ రెడ్డి స్థాయి మరిచిపోయి కేసీఆర్ ని వారి కుటుంబ సభ్యులను తిట్టడమే పనిగా పెట్టుకున్న వ్యక్తి. ఈ రాష్టానికి ఏమి పాలన అందిస్తాడాని అన్నారు . మా మండలం వ్యక్తి మా పక్క గ్రామం వ్యక్తి అయిన మోతె పిచ్చిరెడ్డిని గొంగిడి దంపతులు ఉమ్మడి జిల్లా స్థాయిలో పదవి ఇచ్చి గౌరవం ఇస్తే గురువారం రోజు గొంగిడి దంపతుల అవమానాలు భరించలేక పార్టీకి రాజీనామా చేస్తున్న అని ప్రకటించిన మోతె పిచ్చిరెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే గొంగిడి దంపతుల వల్ల పదవి రాలేదు అని బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు . నీవు ఎవరో నీ ఊరోళ్లకి కూడా తెలియని నిన్ను పదవి అందలం ఎక్కిస్తే అధికారం పోగానే పార్టీని , కార్యకర్తలను ఆగం చేసి పోయిన నీవు గొంగిడి దంపతులకు క్షమాపణ చెప్పాలని అన్నారు . అదే విదంగా పల్లెర్ల గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ కూడా అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా పదవులు అనుభవించి అధికారం పోగానే పార్టీకి రాజీనామా అంటూ గతంలో పత్రిక ప్రకటనలు ఇచ్చిన వ్యక్తి అయిన మేడి శ్రీనివాస్ కూడా బిఆర్ఎస్ పార్టీకి అతనికి సంబంధం లేదు అన్నారు . మండల కమిటీ అనుమతితోనే ప్రకటిస్తున్నామని తెలిపారు .



## విద్యుత్ మీటర్ రీడింగ్ వర్కర్స్ కు 30పని దినాలు కల్పించాలని ఆందోళన

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్)విద్యుత్ మీటర్ రీడింగ్ తీసే మీటర్ రీడర్స్ కు 30 పని దినాలు కల్పించాలని గురువారం స్థానిక టీఎస్పీడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వరలుకు వినతిపత్రం సమర్పించారు. గత 20 సంవత్సరాలనుండి పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు బంటు పాపయ్య, ఎస్కే మునీర్, కుశలయ, మన్సూర్ అలీ, పి రాము, జగదీష్, శ్రావణ్, సైదా, మేశ్య, కాశీనాదం, సయ్యద్ బాబా, మస్తాన్ లు వినతి పత్రంలో కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేల మంది కార్మికులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కలిగి ఉన్నామని నిత్యం కష్టాలు భరిస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నామన్నారు. విద్యుత్ శాఖ యాజమాన్యం రీడింగ్ కార్మికులైన మమ్మల్ని గుర్తించడం లేదని, ఇలాంటి సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న కార్మికులందరికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, స్ట్రక్చర్ కోడ్, ఫోన్ నెంబర్, ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తు నెంబర్ తో లింక్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ స్వలాభం కొరకు ప్రస్తుతం మీటర్కు రూ.2:50 పైసలు చొప్పున పని చేయించుకుంటున్నారని పీస్ రేటు విధానం రద్దుచేసి 30 రోజుల పని దినం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం ఇవ్వాలని వారు కోరారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డీ

చందంపేట ఫిబ్రవరి 08 వార్త మిర్రర్ :చందంపేట మండలం రేకులగడ్డ గ్రామం లో మాజీ సింగల్ ఇండో డైరెక్టర్ కడారి కాశయ్య మనుమరాలు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఏ సీఎస్ చైర్మన్ జాలే నర్సింహ రెడ్డీ పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చందంపేట ఎంపీపీ పార్వతిచందు నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వర్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతావత్ రమేష్ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ ఎడ్ల అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, చిత్రియల మాజీ ఉపసర్పంచ్ యాదయ్య , దవుడా నాయక్ ,భాషా నాయక్ , జబ్బర్ లాల్ , పాపా నాయక్ , పూజారి చిన్న, ఎలుక జగన్ తదితరులు పాల్గొన్నారు..



## కేంద్ర మంత్రి మోరేశ్వర్పాటిల్గారిని మర్యాదపూర్వకంగా కలిసిన. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్ర మంత్రి మోరేశ్వర్ పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి. శాలువతో సత్కరించిన.తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరెక్క సత్యం సగర, కేంద్ర మంత్రితో జాతీయస్థాయి రాష్ట్రస్థాయి బీసీ సమస్యలపై సగర సమస్యలపై పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ నేషనల్ కన్వీనర్ కృష్ణ కుమార్, భారతి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు మణిమంజరి సగర, మహిళా సంఘం నాయకురాలు భాగ్యలక్ష్మి సగర. తదితరులు పాల్గొన్నారు



## పారిశుద్ధ్య వారోత్సవాల పనులను పరిశీలించిన లిఎంపీడీవో

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలో పారిశుద్ధ్య వారోత్సవ కార్యక్రమాలను గ్రామాల్లో గురువారం స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పర్యటించి పరిశీలించారు. యాద్గారుపల్లి క్లస్టర్ లోని యాద్గారుపల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండాలలో పారిశుద్యం పనులను పరిశీలించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.



## ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ బి చెన్నయ్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8:-( వార్త మిర్రర్)ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య నిర్వహణతో పటిష్ట చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీఓ బి.చెన్నయ్య అన్నారు. వేములపల్లి గ్రామపంచాయతీ దుర్గానగర్ లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను ఆకస్మికంగాపరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజారోగ్యపరిరక్షణకుగాను ప్రభుత్వం చేపట్టినప్రత్యేకపారిశుధ్యకార్యక్రమంలో గ్రామాల్లోనిపరిశుధ్యపనులను ప్రత్యేకదృష్టితోపూర్తిచేయాలన్నారు.గ్రామాల్లో విధులను శుభ్రం చేసి మురుగునీటీ కాల్వలలోపూడికను తీసి గుంతలనుపూడ్చివేసిఎక్కడ నీరునిల్వకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలచొరవచూపాలన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఏ.జానయ్య, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, వేములపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రవణ్, బిల్ కలెక్టర్ నరేందర్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణ జలాల హక్కుల కోసం. సాగు జలాల లెక్కల కోసం, ఫిబ్రవరి 13న చలో నల్లగొండ సభని విజయవంతం చేద్దాం

### యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికృష్ణా జలాల హక్కుల కోసం ,సాగు జలాల లెక్కల కోసం, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఫిబ్రవరి 13 న ఛలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేద్దాం, ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు. పార్టీ అభిమానులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని నల్లగొండ సభను విజయవంతం చేయాలని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

# శ్రామిక వర్గ హక్కులకై సమ్మెను విజయవంతం




మందమర్రి ఫిబ్రవరి,8: వార్త మిర్రర్ ప్రతినిధి దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక, కర్షక, రైతుల అనేక హక్కులను కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని,శ్రామిక వర్గ హక్కుల పరిరక్షణకై ఫిబ్రవరి 16న నిర్వహించు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, కార్మిక చట్టాల రక్షణ కై దేశవ్యాప్తంగా సమ్మెను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. దేశ సంపదను అధానీ, అంబానీ లాంటి వారికి దోచిపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. అదేవిధంగా కార్మికులను కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలుగా చేసి, వారి శ్రమను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం శ్రామికుల హక్కులను కాలు రాస్తుందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ వారికి అనుకూలంగా మార్పు చేసి, కార్మిక వర్గానికి పోరాడే హక్కును,సమ్మె హక్కును, కనీసం మాట్లాడే హక్కును సైతం లేకుండా విధి విధానాల రూపొందిస్తుందని ఆరోపించారు. శ్రామికులు దేశానికి వెన్నుముక్క లాంటివారని, వారితోనే దేశ పురోగతి సాధ్యమని తెలిపారు. అటువంటి కార్మికుల నడ్డి విరిచి, వారిని కార్పొరేటర్ శక్తులకు కట్టు బానిసలుగా చేసే విధంగా చట్టాల రూపొందిస్తుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో ధరల నియంత్రణ లేకుండా పోయిందని,పెట్టుబడిదారులు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం బడా కార్పొరేట్లకు సుంకాలు తగ్గిస్తూ, వారికి లాభం చేకూరుస్తుందని, కానీ ప్రజలకు అవసరమైన సరుకులపై మాత్రం వివిధ ట్యాక్స్ లు వేస్తూ పేద ప్రజలను దోచుకుంటుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, అధిక ధరలతో కార్మికులను అణిచివేస్తూ, కార్మిక కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ, 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి,కార్మికులకు కనీస వేతనాలు లేకుండా,వారిచే వెట్టి చాకిరి చేయిస్తూ,వారి శ్రామిక శ్రమను దోచుకోవడానికి చూస్తున్నాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని, విద్యుత్ బిల్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి ప్రభుత్వం హామీ ఏమైందని ప్రశ్నించారు.దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగి, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక, మనస్థైర్యాన్ని కోల్పోయి, ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి నిరంకుశ విధానాలతో బిజెపి ప్రభుత్వం ఒకవైపు పాలన కొనసాగిస్తూ, మరోవైపు కేంద్రంలో తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకుంటూ, దేశంలో నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గ ప్రయోజనాలకై, సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 16న జరిగే దేశ సమ్మెలో కార్మికులు,కర్షకులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పోరాడి సాధించుకున్న డిపెండెంట్ హక్కును గతంలో డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు గనులపై అధికారులు,కార్మిక సంఘం నాయకులు ఇచ్చేవారని, అటువంటి విధానాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్వస్తి పలికి కేవలం తమకు మాత్రమే పేరు రావాలని దురుద్దేశంతో అధికారిక వేదికలపై డిపెండెంట్ లకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తామేమి తక్కువ కాదని గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అనుసరిస్తూ, హైదరాబాద్ లో డిపెండెంట్ లకు నియామక పత్రాలు అందజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సుమారు 10-15 లక్షల రూపాయల సింగరేణి సొమ్మును ఖర్చు చేసి, కేవలం రాజకీయంగా పబ్బం గడపడానికే హైదరాబాద్ లో డిపెండెంట్ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలను స్వస్తి పలికి, పాద పద్ధతిలోనే డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మరలా అదే రాజకీయ జోక్యాన్ని సింగరేణిలో కొనసాగించాలని చూస్తున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం గత ఎన్నికలు వచ్చిన హామీ మేరకు సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేరు ప్రఖ్యాతలు సంపాదించాలంటే సింగరేణిలో గతంలో మాదిరి పరుగు పందాలు పెట్టి 50 వేల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, భారీ సభ ఏర్పాటు చేసి, వారికి హైదరాబాద్ లో నియామక పత్రాలు అందజేయాలని సూచించారు.అదేవిధంగా కోల్ ఇండియా మాదిరి పెర్క్ పై ఐటీ రియంబర్స్మెంట్ ను చెల్లించే ఉత్తర్వులను, అదేవిధంగా కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సహకారం చేస్తూ, ఆ ఉత్తర్వులను హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ పెట్టి, అందజేసి, పేరు గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఇప్పకాయల లింగయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకుడు గోపతి సత్యనారాయణ, నాయకులు పెద్దపల్లి బానయ్య, గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, కే ఓదేలు, కే కొమురయ్య, పారేపల్లి సంజీవ్, ఆంథోనీ దినేష్ లు పాల్గొన్నారు.



## మొక్కలు పెట్టిన డబ్బులు ఇప్పించాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8సంవత్సరాలు గడుస్తున్నా మొక్కలు పెట్టిన డబ్బులు ఇవ్వలేదని రాయికల్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కి మొక్కలు పెట్టిన మహిళల వినతి పత్రం ఇవడం జరిగింది. గత 2021 నుండి మూడు సంవత్సరాలుగా మునిసిపల్ చుట్టూ తిరుగుతున్న డబ్బులు రాలే అంటూ తిప్పించుకుంటూ తిప్పించుకుంటూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని రాయికల్ వడ్డెర కాలనీ చెందిన మహిళలు పట్టణ ప్రగతి హరితహారం లో లేబర్లుగా పిలిచి వారితో మొక్కలు పెట్టిన అధికారులు తీరా డబ్బులు అరిగితే ప్రభుత్వం నుండి రాలేవు వచ్చినంక ఇస్తామంటూ దాటవేస్తూ మూడేళ్లు గడిచాయని అడిగిన ప్రతిసారీ వచ్చినప్పుడు ఇస్తం పో అంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. వెంటనే మా డబ్బులు మాకు ఇవ్వకుంటే మున్సిపల్ ముందు నిరాహార దీక్ష చేస్తామని ఈ సందర్భంగా జరిగింది. ఇందులో బాధితులు ఒడెర లక్ష్మి,బొడసు భాగ్య లక్ష్మి లు ఇవ్వడం జరిగింది.




## సీఐ శివ ప్రసాద్ ఆధ్వర్యంలోద

## జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 08(వార్త మిర్రర్):వాహనదారులు ప్రతి ఒక్కరు కూడా భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సీఐ శివ ప్రసాద్ సూచించారు. ఈ మేరకు పినపాక మండలం,తోగ్గూడెం గ్రామంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ రహదారి భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, డ్రైవర్లకు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. డ్రైవర్లు కంటి తనిఖీ చేసుకోవాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వారికి స్పష్టమైన దృష్టి ఉండాలనే విషయాన్ని గుర్తు చేశారు.ఈ నెల 14 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. బైక్ నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి ఎట్టిపరిస్థితుల్లో వాహనాలు నడుపకూడదని, ట్రిపుల్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని కోరారు. అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలు గుర్తించి కారణాలు, తక్షణ నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, చెట్ల పొదల తొలగింపు, రేడియం బ్లింకర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో ప్రమాదాలను నివారించవచ్చన్నారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు రోడ్డుకు దూరంగా చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యం, స్థానికులు, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు. స్టాప్ డ్రమ్ములు అందించిన ఎంపీటీసీ చింతపంటి సత్యం:రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మేడారం వెళ్లే భక్తులకు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తోగ్గూడెం గ్రాయం మూలమలుపు వద్ద ఏర్పాటు చేయడానికి స్టాప్ డ్రమ్ములను ఎంపీటీసీ సత్యం స్థానిక సీఐ కు అందజేయగ, సీఐ మూలమలుపు వద్ద స్టాప్ డ్రమ్ములు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగ స్టాప్ డ్రమ్ములు అందించినందుకు ఎంపీటీసీని అభినందించారు.

## ఓ స్త్రీ నీవు ఓడిపోయావు (తిరుమల శంకర్)



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8ఓ స్త్రీ నీవు ఓడిపోయావు!!నీ భర్తకు భార్యగా గెలిచావు బిడ్డలకు తల్లిగా గెలిచావు, కానీ, ఓ అత్తకు కోడలిగా మాత్రం ఓడిపోయావు, ఓ కోడలికి అత్తగా కూడా ఓడిపోయావు,..నీ బిడ్డ ఒకటి కాదు, వంద పొరబాట్లు చేసినాఅప్పటికి మందలించి, మరుక్షణమే అక్కున చేర్చుకుంటావు,...., కానీ,నీ కోడలు చిన్న పొరబాటు చేసినా, అది నేరం, ఘోరం అంటూ శివాలెత్తిపోతావు! అందుకే అత్తగా నీవు ఓడిపోయావు!నీ తల్లి ఒక మాట కాదు, వంద మాటల తో నిన్ను మందలిస్తే, మరుక్షణం మొఖం మాడ్చుకున్నా, మరుసటి రోజే అదంతా మరచి కలిసిపోతావు,.... కానీ..నీ అత్త ఒక మాట అంటే, మరు క్షణం కాదు కదా, మరో జన్మ వరకు మరచిపోలేనంత పగతో రగిలిపోతావు, అందుకే, కోడలిగా కూడా ఓడిపోయావు!!అత్తలో అమ్మని కోడలిలో కూతురుని చూసుకొని జీవిస్తేనే ఆ కుటుంబం ఆనందంగా వుంటుంది..తిరుమల శంకర్ (పాత్రికేయులు సామాజిక ఆధ్యాత్మికవేత్త)

## అవినీతి నిరోధక శాఖకు

## పట్టుబడిన కొండమల్లేపల్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్

### 30 వేల రూపాయలు లంచం

### తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన ఆర్ఐ శ్రీనివాసరెడ్డి



కొండమల్లేపల్లి ఫిబ్రవరి 08 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో రైతు వద్ద 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిన కొండమల్లేపల్లి ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం కేశ్యా తండాకు బాణావతు లచ్చు తన తండ్రి అన్నయ్య భార్య పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని రామావత్ లచ్చు పేరుపై మ్యుటేషన్ చేయడానికి కొండమల్లేపల్లి మండల ఆర్ ఐ పల్ల శ్రీనివాస్ రెడ్డి అతని వద్ద 30 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రామావతు లచ్చూ ఏంచేసేదిలేక ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డికి 30 వేల రూపాయలు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. ఇదే విషయమై ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎసిబి డిఎస్పి అధికారి శ్రీనివాసరావు కలిసి ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి నగదును డిమాండ్ చేస్తున్న విషయాన్ని ఫిర్యాదు చేశారు. పక్కా ప్రణాళికతో గురువారం నాడు దేవరకొండ పట్టణం మీనాక్షి సెంటర్ వద్ద కారులో బాణావత్ లచ్చు వద్ద 30 వేల రూపాయలు తీసుకున్న సమయంలో ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి పై ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయని పక్క ప్రణాళికతో రైతు ఇచ్చిన సమాచారం మేరకు అతని ఈరోజు రెడ్డి హండ్రెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎవరైనా ప్రభుత్వ అధికారులు ఉన్నతాధికారులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ను 1064 సంప్రదించాలని ప్రజలను కోరారు.



## తాగునీటికీ ఇబ్బంది లేకుండా చర్యలు - తహసీల్దార్ వీరభద్రప్రసాద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 08(వార్త మిర్రర్):వేసవి సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటికి ప్రజలకు ఇబ్బంది లేకుండా ముందుగానే చర్యలు చేపడుతున్నట్లుగా జానంపేట పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పినపాక తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలియజేశారు. పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి గురువారం జానంపేటలో లీకేజీ పైప్ లైన్ పనులను పరిశీలించారు. ప్రజలకు తాగునీరు ఇబ్బంది ఉన్న చోట ముందస్తుగానే చర్యలు చేపడుతున్నారు. పైప్ లైన్ లీకేజీ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో తాగు నీటి పైపులు లీకేజీ కావడంతో బురద, మట్టి కలవడంతో గతంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అది గమనించి ప్రస్తుతం వచ్చిన ఎంపీఓ పనులు చేపిస్తున్నారు. గతంలో డయేరియా, ఇతర వ్యాధుల బారిన పడ్డామని స్థానికులు ఎంపీఓ కు తమ బాదలు తెలియజేశారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామని ఎంపీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీ నాగిని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాత రమాభాయి

## భీమ్ రామ్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

దేవరకొండ ఫిబ్రవరి 08 వార్త మిర్రర్ :మాత రమాభాయి భీమ్ రామ్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఏంఈఫ్ దేవరకొండ డివిజన్ కమిటీ అధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని స్థానిక ఏ1హాస్టల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పులికంటి భాస్కర్( డివిజన్ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా ఏంఈఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ రామ భాయి త్యాగాలను గుర్తు చేశారు,నల్ల నరసింహ తన పాటల ద్వారా మహనీయుల ఆశయాలను, త్యాగాలను విద్యార్థులకు వివరించాడు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏంఈఎఫ్ సీనియర్ నాయకులు జగదీశ్,ముడి అంజయ్య,క్రాంతి,శేకర్,ప్రవీణ్,అర్ బి రాజ్ ఏంఈఎఫ్ డివిజన్ జనరల్ సెక్రెటరీ సైదులు,మధు,విజయ్,సరస్వతి గార్లు పాల్గొని మాత రమభయి ని స్మరించుకున్నారు.



## జరుపుల తండా అంగన్వాడీలో సామూహిక శ్రీమంతాలు

చింతపల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి 8

చింతపల్లి మండలం జరుపుల తండా లోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచరు సరిత పోషణ్ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ సర్పంచ్ నిర్మల హాజరయ్యారు. ఈ సందర్బంగా గర్భిణీలకు పండ్లు, పూలు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం అంగన్వాడి టీచర్ సరిత మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం, డ్రై ఫ్రూట్స్, పాలు, గుడ్లు, ఆకుకూరలు, హిమోగ్లోబిన్, టాబ్లెట్లు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు మంజుల, సప్న, మంజు, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 7 చింతపల్లి మండలం తక్కెళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేతరి శోభారాణి యేసు తన సొంత ఖర్చులతో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం పోరాటానికి సంకేతంగా నిలిచాడని, అతను భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి పండితులు న్యాయనిధులు ఆదర్శవాది ఇవ్వచకుడు నిజమైన జాతీయవాది సమాజంలోని అణగారిన దయనీయమైన రంగాల మానవ హక్కులను కాపాడడానికి రక్షించడానికి అనేక సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,మాజీ సర్పంచ్ ముద్దం సత్తెమ్మ మారయ్య గౌడ్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు పోతగోని రామస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా నాయకుడు దొంతం సంజీవరెడ్డి, హరినాయక్, రవి నాయక్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహ్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముద్ధం రవీందర్ గౌడ్, దేవరకొండ నియోజకవర్గ యువజన కార్యదర్శి శిరసావాడ జగన్ మాజీ ఉపసర్పంచ్ ఇరగదిండ్ల నరసింహ్మా, కర్రె మల్లప్ప, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాసారపు సిద్దు, గూతమ్ మహేష్, కొరపాక యాదయ్య, గూటం కృష్ణ, గూటం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రజలెవరు వదంతులను నమ్మవద్దు

### పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు

### చెందిన గ్యాంగ్ వారు ఎవ్వరూ జిల్లాలో ప్రవేశించలేదు

### లోసోషల్ మీడియాలో వచ్చే షికార్లు, పుకార్లు నమ్మవద్దు

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠాలు, నేరగాళ్లు, ఎవరు కూడా సిద్దిపేట జిల్లాలోకి రాలేదు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను జిల్లా ప్రజలు నమ్మవద్దని, అయినప్పటికీ జిల్లా అంతటా నిరంతరం నిఘా ఉంచి గస్తీ నిర్వహిస్తున్నామని, పుకార్లను ఎవ్వరూ నమ్మరాదని పోలీస్ అనురాధ తెలిపారు.ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసు నిరంతరం కృషి చేస్తుందని, బయటకు కనిపించే విధులు గాకుండా ఆయా గ్రామాలు, పట్టణాలలోని అనుమానిత ప్రదేశాలు, వ్యక్తులపై కూడా ప్రత్యేక పోలీసుల నిఘా ఉంటుందన్న విషయం ప్రజలు గమనించాలని సూచించారు.ఇంతవరకూ మన జిల్లాలో లేదా ఇతర జిల్లాల్లో ఇటువంటి ముఠాల గురించి సమాచారం లేనేలేదని, ప్రజలు అనవసర భయాందోళనలకు గురికావొద్దన్నారు.ఎవ్వరూ చూడని విషయాలను ప్రచారం చేయడం సరి కాదని సూచించారు.గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, లేదా సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం సమాచారం అందించాలని సూచించారు.